



2వ పేజీలో...

## ప్రజా కవులు మాత్రమే ప్రజా చైతన్యం వైపు నడిపించగలరు

ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో సన్మాన మహోత్సవంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 07, జూలై 2025 16 పేజీలు





# రాముడే.. రాక్షసుడైతే

మణుగూరు
MANUGURU

ఒకే మహిళ పలు కుటుంబాలకు వారసురాలైంది

బతికుండగానే పట్టాదార్లు స్వర్గస్థులయ్యారా

లేక బరితెగించి దొంగ పార్టేషన్లు చేశారా

1/70 కి విరుద్ధంగా ఆ పట్టాలెలా పుట్టాయి

మాజీ తహశీల్దార్ దోపిడీ రూ.కోట్లల్లోనే

అట్టుడుకుతున్న మణుగూరు

గంటగంటకూ పెరుగుతున్న బాధితులు

2 లో..

## గిరిజన చట్టాలకు నిప్పంటుకుంది

భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త ప్రతినిధి

మణుగూరు రెవెన్యూలోని "గత దోపిడీ" రూ.కోట్లల్లోనే ఉన్నట్లు సమస్త ఆధారాలూ బయటపడుతున్నాయి. "దగాకోర్ తహశీల్దార్" శీర్షికతో 5వతేదీన ప్రభాతవార్త పరిశోధనాత్మక కథనాన్ని ప్రచురించిన నేపథ్యంలో సార్ బాధితులు కుప్పలు తెప్పలుగా తెరపైకొచ్చి నాటి అరాచకాలను ఒకటొకటిగా వీధినెడుతున్నారు. ఇందులో విస్తుపోయే విషయాలు కనిపిస్తున్నాయి. ఓ ప్రభుత్వ అధికారి ఇంతగా బరితెగించి అరాచకాలకు అక్రమాలకూ పాల్పడతారా అని ముక్కున వేలేసుకోక తప్పదు. ఈ భాగోతాలను గమనిస్తే బాధ కలుగుతుంది. వ్యవస్థలు మరీ ఇంతగా భ్రష్టుపట్టిపోయాయా అనిపిస్తుంది. రాముడంతటి ఉన్నత వ్యక్తిత్వంతో పదిమందికీ ఆదర్శంగా ఉండాల్సిన

పేద ప్రజల సంక్షేమం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

రూ.6.5 కోట్లతో మధిర ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు భూమి పూజ

మధిరలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




2 లో..

# ప్రజల అవసరాలే ఎజెండాగా.. ప్రజా పాలన



మధిర జూలై 6 ప్రభాతవార్త

రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మధిర నియోజకవర్గ కేంద్రంలో ఆయన మధిర ట్యాంక్ బండ్ ను పర్యాటకంగా అభివృద్ధి పరచడంతో పాటు విస్తరణకు గాను 6.5 కోట్ల అంచనా తో చేపట్టనున్న పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పివిఆర్ కళ్యాణ మండపంలో మధిర ఎర్రుపాలెం మండలాలకు చెందిన 1200 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, గత పాలకులు



2 లో..

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

### లబ్ధిదారులకు పట్టాల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

కొత్తగూడెం, జూలై 6 ప్రభాతవార్త

కొత్తగూడెం క్లబ్ లో లక్ష్మీదేవిపల్లి, సుజాత నగర్, పాల్వంచ, చుంచుపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మరియు ఎస్ ఆర్ టి , మాయాబజార్ నిర్వాసితులకు ఇండ్ల స్థలాల పట్టాలను అందించిన తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అందించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... తొలిఏకాదశి రోజున ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఇవ్వడం శుభపరిణామం అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఈ విడతలో రాలేదు అని ఏ ఆడబిడ్డ నిరుత్సాహ పడొద్దు. రాబోయే విడతల్లో మిగిలిన వారందరికీ ఇస్తాం. గత ప్రభుత్వం మాదిరిగా ఊహాజనికమైన మాటలు ఈ ప్రభుత్వం చెప్పదు. ప్రజల దీవెనలతో

## రాముడే రాక్షసుడైతే

**(మొదటి పేజీ తరువాయి..)**

ఓ తహశీల్దార్ అన్నివిధాలా దిగజారి రాక్షసుడిలా మారి సమాజానికి చేటు తేవడం నిజంగా క్షమించరానిదే. ఈరోజున ఇక్కడ ఆయనకు వ్యతిరేకంగా ఎందరో బాధితులు రోడ్డెక్కి తామెంత నరకం చూశామో చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఆ దుర్మార్గపు ఘట్టాల్నుంచి ఈరోజొక మచ్చుతునక.

**ఏజన్సీలో ఆ పట్టాలెలా పుట్టాయి**

మణుగూరు మండలం ఏజన్సీలో ఉంటుంది. దీన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మరి ఇక్కడ 1/70 నిబంధనలు అమల్లో ఉండగా.,ఈ రావణుడి హయాంలో గిరిజనేతర వ్యక్తుల మధ్యన భూలావాదేవీలు ఎలా జరిపారో గౌరవనీయులైన రెవెన్యూ మంత్రి విచారణ జరపాలనే డిమాండ్లు విపరీతంగా పెరుగుతున్నాయి. 1970 సంవత్సరం ఫిబ్రవరి 12 అర్ధరాత్రి తర్వాత షెడ్యూల్డ్ ఏరియాలో నాన్‌ట్రైబ్స్ మధ్యన క్రయవిక్రయాలు చెల్లనేరవు. మరి ఇలాటి పరిస్థితుల్లో సర్వే నెంబర్లు:26/అ, 27/అ,96/అ,97 ఇత్యాది సర్వే నెంబర్లలో అత్యంత ఖరీదైన ఐదెకరాలకు పైగా వ్యవసాయ భూమిపై లావాదేవీలు ఎలా జరిగాయో సదరు తహశీల్దార్ స్థానిక సమాజానికి సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ మొత్తానికీ సంబంధించి ఒరిజినల్ గరిజనేతర పట్టాదార్లు ముగ్గురు. అంటే వీళ్ళు వేరేవేరే కుటుంబాల వారన్నమాట. వీళ్ళందరి నుంచి అసలు వీళ్ళ కుటుంబంతో ఏవిధమైన వారసత్వ సంబంధంలేని మరో గిరిజనేతర మహిళ ఆస్థిని కొనుగోలు చేశారు. నిజానికి ఈ అమ్మకాలూ కొనుగోళ్ళూ తెరచాటునే ఉండాలి. అలానే ఉంటాయి కూడా. అమ్మినవారి మీద అపార నమ్మకంతో మాత్రమే ఏజన్సీలోని గిరిజనేతరులు ఇలా ఆస్థులు కొనుగోలు చేయడం పరిపాటి. ఎలాగూ రికార్డులు మారి పట్టాభూముల మాదిరి ఆర్ఓఆర్ రైట్ రాదు కాబట్టి చేతుల్లో భూమి ఉంటే చాలనే ఆలోచనతో కాలం గడుపుతుంటారు. కానీ ఈ రాక్షసుడి పరిపాలనలో ఏజన్సీ చట్టాలకు నిలువునా నిప్పెట్టారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎవరైతే ముగ్గురు వేర్వేరు కుటుంబాల వ్యక్తుల నుంచి ఒకే మహిళ ఆస్థిని కొనుగోలు చేసిందో.,ఆ మూడు కుటుంబాలకూ ఈ మహిళను కామన్ లీగల్‌హైర్‌గా చూపించి అవినీతికి తెగబడినట్లు చెబుతున్నారు. ఈమెకు వారితో ఎలాంటి వారసత్వ సంబంధమూ లేదనే విషయాన్ని ఇప్పటికే చెప్పాం కదా. మరి ఏ మాడ్యూల్లో ఈ అక్రమానికి పాల్పడ్డారో చర్చిద్దాం.


**బతికున్న పట్టాదారుల్ని రికార్డుల్లో చంపేశారా**

షెడ్యూల్డ్ ఏరియాలోని గిరిజనేతరుల మధ్యన భూక్రయవిక్రయాలు నిషేధమని ఇందాకే అనుకున్నాం కదా. ఐతే హిందూవారసత్వ చట్టంలో నిర్వచించిన రక్త సంబంధీకుల మధ్యన మాత్రమే “వారసత్వం” లేదా “పార్టేషన్” లకు చట్టం వీలుకల్పించింది. ఈ పాయింట్‌ని అడ్డుపెట్టుకుని చెలరేగిపోయినట్లు తెలుస్తున్నది. ఐతే పై రెండు దారుల్లో దేన్ని అనుసరించారో మాత్రం బయటకు రావడంలేదు. ఒకవేళ వారసత్వమే అయి ఉంటే మాత్రం ఇది మరో పెద్ద నేరం అవుతుంది. ఎందుకంటే “చస్తేనే వచ్చేది వారసత్వం”. అందువల్ల ఎవరైతే ఒరిజినల్ పట్టాదారులున్నారో వారి జీవించి ఉండగా వారిపేర్లతో ఉన్న భూముల్ని వేరొకరికి బదలాయించరాదు. హద్దులు దాటి రికార్డులు తారుమారు చేయదలచుకుంటే “డెత్ సర్టిఫికెట్లు” అనివార్యం. కాబట్టి అంత సాహసం చేసి పీకలమీదకు తెచ్చుకుంటారా అంటే ఏమో రికార్డుల్ని పరికించి చూస్తే తప్ప అర్థం కాదు. లేదూ..,“పార్టేషనే” చేశారా అంటే ఒకవేళ ఇదే నిజమైతే ఎవరి ఖాతాలోంచి ఇతరులకు పార్టేషన్ జరుగుతున్నదో వారి ఖాతాలో (హక్కులు వదలుకుంటున్న వారు) కొద్దో గొప్పో బ్యాలెన్స్ చూపించాలి. జీరో చేసేయకూడదు. పైగా వీళ్ళమధ్యన ఏరకమైన వారసత్వమున్నదో స్పష్టంగా చెప్పాలి. ధరణి అనేది కేవలం “సెల్ఫ్ డిక్లరేషన్” మాత్రమే కోరినందున తనకేం సంబంధం లేదని తహశీల్దార్ తప్పించుకునే వీలు లేదు. ఎందుకంటే ఎవరైతే సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తున్నారో ఆ వాంగ్మూలం మోసపూరితమని బయటపడ్డ రోజున, ఇదే తహశీల్దార్ వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి. మరి ఇప్పుడు సార్ ఆ పనిచేస్తారో లేదో చెప్పాలి. ఈ సందర్భంగా మరో వార్త బయటికి వస్తున్నది. ఈ సర్వే నెంబర్లలో జరిగిన లావాదేవీలకు “తాను డిజిటల్ సైన్” చేయలేదని ఆసార్ చెబుతున్నారట. మరి రెవెన్యూ రికార్డుల్లో., ఒరిజినల్ పట్టాదారుల స్థానంలో ఇతర మహిళ ఎలా ప్రత్యక్షమైంది. దీనికి రెవెన్యూ ఉన్నతాధికారులే సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఏదైనా హ్యాకింగ్ జరిగిందా. జరిగి ఉంటే దానికి సంబంధించిన సమాచారాన్ని కూడా బయటపెట్టాలి. ఈ అవినీతి భాగోతం మరో కీలకమలుపు తిరగబోతున్నట్లు కనిపిస్తున్నది. “పార్టేషన్” అయినా “సక్సెషన్” అయినా.,ప్రాథమికంగా రిపోర్ట్ రాయాల్సింది రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మాత్రమే. క్షేత్రస్థాయిలో విచారించి, నిజంగా రక్తసంబంధీకులా కాదా అనేది క్షుణ్ణంగా తెలుసుకుని ఆపైన రిపోర్ట్ రాయాలి. ఈ రిపోర్ట్ ఆధారంగానే తహశీల్దార్ తనచేతుల్లోని పనిని పూర్తి చేస్తారు. అందువల్ల ఇప్పుడు సార్ కొత్త రాగం ఎత్తుకున్నట్లు ప్రచారం జరుగుతున్నది. తన బాధ్యత లేదని, ఆర్ఐ సర్టిపై చేసినందున దాని ఆధారంగా మాత్రమే డిజిటల్‌సైన్ చేశానని తప్పుకోడానికి యత్నిస్తున్నారట. ఇదే నిజమైతే పోయేది ఆర్ఐనే. అక్షరాల్లో ఇరుక్కుపోయారు కదా మరి. దొంగ వారసత్వాల ధృవీకరణ వారిస్వహస్తాలతో నిక్షిప్తమై ఉంటుంది. పాపం అంత తొందరగా తప్పుకోదు కదా. రేపటి సంచికలో మరిన్ని భయంకర వాస్తవాలు.

## ప్రజల అవసరాలే ఎజెండాగా ప్రజాపాలన

**(మొదటి పేజీ తరువాయి..)**

పదేళ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పేదలకు సొంతింటి కలను హామీలుగానే కొనసాగిస్తూ పబ్బం గడుపుకున్నారని విమర్శించారు. తాను రాష్ట్రంలో పాదయాత్ర నిర్వహించి గ్రామాల్లో గూడాల్లో అటవీ ప్రాంతాల్లో ఉన్న ప్రజల సమస్యలను ఆయా ప్రాంతాల వెనుకపాటు తనాన్ని స్వయంగా గుర్తించి సంక్షేమ పథకాలను రూపకల్పన చేసి ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని భట్టి తెలిపారు. రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా ఆయా వర్గాలు ఆత్మగౌరవంతో బ్రతికేలా ఇందిరమ్మ రాజ్యం స్థాపనే లక్ష ్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే తొలి అడుగుగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. తొలి విడతలో రాష్ట్రంలో నాలుగు లక్షల యాభై వేల ఇళ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు కేటాయించి ప్రభుత్వం ప్రణాళిక యుతంగా అడుగులు వేసిందని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేస్తామని ఈ ఇళ్ల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పేద వర్గాలకు సొంతింటి కలలు సహకారం చేసిన ఘనత గ్నత నుండి కాంగ్రెస్ పార్టీ దేనన్నారు. రాష్ట్రంలో రైతంగానికి ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీని




చేశామని, అలాగే రైతు భరోసా కింద రూ 17,500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అన్నారు. రైతుల సంక్షేమానికి రైతులు పండించిన పంటకు మద్దతు ధరను అందించి ప్రభుత్వం కొనుగోలు చేయడం తో పాటు రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలను బలోపేతం చేయడం ద్వారా నిరంతర మార్కెట్ ప్రక్రియను కొనసాగించే విధంగా ప్రభుత్వం యోచిస్తున్నదని డిప్యూటీ సీఎం అన్నారు. నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 60వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని, 9వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో 1కోటి12 లక్షల కుటుంబాలకు గాను 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులను అందించి ప్రతి కుటుంబానికి సన్నబియాన్ని అందజేస్తున్నామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల వరకు పెంచి ప్రజలకు వైద్య సేవలను కల్పిస్తున్నామన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా రాష్ట్రంలో మహిళల ఆర్థిక స్వావలం భనకు గాను ఐదేళ్లలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలను అందించి మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల తో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసిన రాష్ట్ర ఏర్పాటు తర్వాత పదేళ్ల కాలం అధికారంలో ఉన్న ప్రభుత్వం వేలకోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని ప్రశంసించాల్సింది పోయి ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. రూ. 6.5 కోట్లతో ట్యాంక్బండ్ అభివృద్ధి పనులకు భూమి పూమధిర పట్టణంలోని పెద్ద చెరువు ను రూ. 6.5 కోట్లతో పర్యాటకంగా అభివృద్ధి చేసే పనులకు డిప్యూటీ సీఎం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర ప్రజల ఆశీర్వాదంతో ప్రజాప్రతినిధిగా ఈరోజు ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అవసరమైన పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో జరిగే ప్రతి అభివృద్ధి పని పారదర్శకంగా నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు నిరంతర పర్యవేక్షణతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్, ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి,మధిర ఎర్రుపాలెం మండలాల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు చావా వేణు, తో పాటు పలువురు నాయకులు అధికారులు ఉన్నారు.



## ప్రజా కవులు మాత్రమే ప్రజా చైతన్యం వైపు నడిపించగలరు

### ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో సన్మాన మహోత్సవంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం, జులై 6 ప్రభాతవార్త:**

సామాజిక సమస్యలపై తన కవిత్వం ద్వారా చైతన్యం రగిలించే ప్రజాకవులు సమాజానికి పెద్ద ఆస్థిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభివర్ణించారు.ఆదివారం స్థానికొత్తగూడెం క్లబ్ లో ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ అవార్డు గ్రహీత,ప్రముఖ ప్రజా,ప్రకృతి కవి జయరాజ్ సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా,ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరై మాట్లాడారు.సమాజాన్ని చైతన్యం వైపు నడిపించేందుకు కవులు,రచయితలు ఎంతో మానసిక సంఘర్షణలను ఎదుర్కొంటారని పేర్కొన్నారు..అటువంటి వారిని గుర్తించి సత్కరించడం శుభపరిణామం అన్నారు .ఇంత మంచి కార్యక్రమంలో తాను భాగస్వామి కావడం ఆనందంగా ఉందని చెప్పారు....సన్మానితులుగా గుర్తింపు పొందిన ప్రతీ ఒక్కరూ ఈ ప్రాంత ప్రజలు గర్వపడే విధమైన సేవలు చేస్తున్నారని ప్రశంసించారు.ప్రజాకవి జయరాజ్ తో పాటు వివిధ రంగాలలో విశేష సేవలందించిన మరో 14 మందిని సన్మానితులుగా ఎంపిక చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు..అనంతరం ప్రజా సంఘాల వేదిక కన్వీనర్ జే.బీ.శౌరీ మాట్లాడుతూ జయరాజ్ కేవలం కవి మాత్రమే కాకుండా,సామాజిక ఉద్యమాల యోధులని అన్నారు.ఆయన రాతల్లో ప్రతిఫలించే ప్రకృతి ప్రేమ,అంబేద్కర్ భావజాలం,మహాత్మా జ్యోతిబా ఫూలే సిద్ధాంతాలు ఈ తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని వివరించారు. సత్కారం పొందిన వారు సామాజిక న్యాయం,సామాజిక సమానత్వం కోసం తమ జీవితాన్ని అంకితం చేసి,ప్రజల్లో చైతన్యం కలిగించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు..ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన అంబేద్కర్ వాదులు,సామాజిక ఉద్యమకారులు,ప్రకృతి ప్రేమికులను అభినందించారు..అనంతరం సత్కారం పొందిన సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఈ గుర్తింపు తమపై మరింత బాధ్యతను పెంచిందని,సమాజంలో హక్కుల పరిరక్షణ,సామాజిక చైతన్యం కోసం నిరంతరం కృషి చేస్తామని భావోద్వేగంతో ప్రకటించారు...ప్రజాకవి జయరాజ్ మాట్లాడుతూ తనకు లభించిన ఈ సన్మానాన్ని సమాజానికి అంకితం చేస్తూ,సన్మానించిన ప్రజా సంఘాల వేదికకు,ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతీ ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు తాళ్లూరి వెంకటేశ్వరరావు,కోచ్ మాస్టర్ షమీ ఉద్దీన్,ఎస్.కె.బాసిత్,కాల్వ దేవదాస్,మొక్కల వెంకటయ్య,వేల్పుల భాస్కర్,ప్రకృతి వైద్యులు సుగుణారావు,కోచైర్మన్ కూసపాటి శ్రీను,బిక్కసాని నాగేశ్వరరావు,యెర్రా కామేష్,మారపాక రమేష్ కుమార్,శనగ.వెంకటేశ్వర్లు, కోచర్ల కమలరాణి,చదలవాడ సురేష్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర పూర్తి చేసుకుంది. మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50లక్షల ఇల్లు ఇస్తున్నాం. ఇందులో రెండున్నర లక్షల ఇండ్ల నిర్మాణం వడివడిగా జరుగుతుంది. భవిష్యత్తులో గుడి లేని గ్రామం ఉంటుందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం ఉండదు. ప్రతీ సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వారి వారి అకౌంట్లలో డబ్బులు జమ అవుతాయి. ఎవరికి ఒక రూపాయి ఏ రూపంలోనూ ఆడబిడ్డలు ఇవ్వాల్సిన అవసరం లేదు. మొత్తం రూ. ఐదు లక్షలు వారి వారి ఖాతాల్లోని జమ చేయడం జరుగుతుంది. మహిళలకు ఉచిత బస్సు, రూ. 500 కే వంట గ్యాస్, రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, రూ. 10లక్షలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పెంపు, అన్న మాట విధంగా రైతును రాజును చేయాలనే లక్ష ్యంతో పది నెలల్లో రూ. 21వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశాం. నాలుగు రోజుల క్రితం రైతు భరోసా పేరుతో టింగ్ టింగ్ అంటూ తొమ్మిది వేల కోట్ల రూపాయలు అర్హులైన ప్రతీ రైతు సోదరుడి ఖాతాలో వేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రజల, రైతుల సౌకర్యాలను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టింది. ఆనాటి ప్రభుత్వం వారి సౌలభ్యం, వారి ప్రయోజనాల కోసం పథకాలు ప్రవేశ పెట్టుకుంది. ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం ప్రజా శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వస్తుంది.

# ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ గా రేగ కళ్యాణి

**మంత్రి సీతక్క ఆశీస్సులతో ఉన్నత పదవి**

**కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలుగా ఎనలేని సేవలు**

**మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు**

**మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావడం సంతోషంగా ఉంది**

**కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు మరింత కృషి చేస్తా**

**ములుగు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ రేగ కళ్యాణి**



**ములుగు జూలై 6, ప్రభాతవార్త :** ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ విషయంలో సస్పెన్స్ కు తెరవీడింది. ఎట్టకేలకు కమిటీ చైర్మన్గా ములుగు జిల్లా తాడువాయి మండలం కామారం గ్రామానికి చెందిన ఎస్టీ కోయ గిరిజన మహిళ రేగ కళ్యాణికి చైర్మన్ పదవి కట్టబెట్టారు. మొదట్నుండి సీతక్క ప్రధాన అనుచరులుగా ఉంటున్న కళ్యాణి కాంగ్రెస్ పార్టీలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా పార్టీకి సేవలు అందించారు. మంత్రి సీతక్క తో వెన్నంటే ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలను, పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీ శ్రేణుల్లో తగిన గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా రేగ కళ్యాణి ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన తనకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారికి పదవులు వస్తాయి అనడానికి నేనే ఉదాహరణ అని ఆమె తెలిపారు. మంత్రి సీతక్క ఆశీస్సులతోనే తాను మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ఎన్నికైనట్లు తెలిపారు. ఇప్పటినుండి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతకు, ప్రభుత్వ పథకాల అమలుకు, రైతుల సంక్షేమం కోసం శాయశక్తుల కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. తనకు చైర్మన్ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర మంత్రి సీతక్కకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ భానోత్ రవిచంద్రలకు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్, కిసాన్ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి, తాడువాయి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా మార్కెట్ చైర్మన్ పదవికి రేగ కళ్యాణి ఎంపిక కావడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా వెంకటాపూర్ మండలం బూరుగుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెడ సారంగా పానిని నియమించారు.

# ములుగు జిల్లా వ్యాప్తంగా సిటీ ఆక్ట్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

**మంత్రి సీతక్క కనుసైగల్లో**

**పోలీస్ జిల్లా యంత్రాంగం**

**ములుగు బిజెపి జిల్లా అధ్యక్షులు**

**సిరికొండ బలరాం**




**ములుగు జూలై 6, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా కేంద్రం పార్టీ కార్యాలయంలో బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి ములుగు జిల్లా వ్యాప్తంగా సిటీ ఆక్ట్ చట్టాన్ని అమలు చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఏం పాపం ములుగు జిల్లా ప్రజలు చేశారని ప్రజల యొక్క గొంతులను నొక్కుతున్నారని అన్నారు . ప్రజా సమస్యల పట్ల ప్రజలకు జరిగిన అన్యాయం పట్ల ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తప్ప అని అన్నారు. ఇదేనా ప్రజాస్వామ్యం? ఎవరికోసం పనిచేస్తుంది ఈ పోలీసు యంత్రాంగం ప్రజల సమస్యలపై ప్రశ్నించినందుకు నిందలు ఆరోపణలు వేస్తూ జైలు పాలు చేస్తున్న పోలీస్ యంత్రాంగాన్ని ఏమని అనుకోవాలి ఎస్పీ సమాధానం చెప్పాలి అని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి సీతక్క ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నువ్వు అన్న మాటలు నీకు గుర్తు రావడం లేదా ప్రజల గొంతుకులను నొక్కిస్తున్నావని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పై చెప్పిన మాటలు నీకు గుర్తు రావడం లేదా ఈరోజు నువ్వు ఏం పరిపాలన చేస్తున్నావు భారత రాజ్యాంగాన్ని పట్టు కొని రాహుల్ గాంధీ అంబేద్కర్ ని అవమానించడం లేదా రాజ్యాంగంలో రాసిన చట్టాలు ప్రజలకు ఉపయోగ కరంగా ఉండాలని దేశంలో అందరూ సమానులే అని భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ని మీరు అవమానిస్తలేరా ప్రజాస్వామ్య విలువలు లేకుండా డిక్టేటర్ పాలన లాగా మీ యొక్క రాజకీయానికి ఉపయోగించు కుంటున్నారు తప్ప ప్రజలకు మంచి చేయడానికి ఉపయోగించు కోవడం లేదు. ములుగు జిల్లా వ్యాప్తంగా మంత్రి సీతక్క పై వస్తున్న ఆరోపణలను కప్పిపుచ్చు కోవడానికి ఈరోజు ములుగు జిల్లా వ్యాప్తంగా నెలరోజులపాటు సిటీ యాక్ట ని అమలు చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ హామీలు జరుగుతున్న వేధింపుల మరణాలు పై ప్రజలు ములుగు జిల్లా వ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు రాస్తారోకాలు చేస్తే ప్రజా వ్యతిరేకత ఉధృతం అవుతుందనే భావంతో ఆ ఆలోచనతో ఈరోజు ములుగు జిల్లా వ్యాప్తంగా సిటీ యాక్ట్ చట్టాన్ని అమలు చేసే విధంగా ఏర్పాటు చేసిందని అన్నారు. అన్నారు ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ యొక్క అరాచకాలు ములుగు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. వెంటనే ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న సిటీ యాక్ట్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి లేని పక్షంలో పేదప్రజల ఆగ్రహానికి గురై మీ ప్రభుత్వానికి మీకు చరమగీతం పలికే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ భూక్య జవహర్లాల్, ఎస్టి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గూగులోతు స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రాచారి, జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, జిల్లా నాయకులు దొంతి రెడ్డి వాసు దేవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సూర్యదేవర విశ్వనాథ్, ఇమ్మడి రాకేష్ యాదవ్, దొంతి రెడ్డి రవి రెడ్డి, రాయంచు నాగరాజు,యువమోర్చా నాయకులు కత్తిహరీష్ ,బండి బాబు ప్రవీణ్, రాకేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాము నాయక్ కుటుంబానికి బిఆర్ఎస్ అండగా ఉంటుంది

**టిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**ములుగు, జూలై 6, ప్రభాతవార్త :** జె.డి మల్లంపల్లి మండల కేంద్రంలోని శ్రీనగర్ గ్రామంలో మాజీ గ్రామ సర్పంచ్ రాములనాయక్ వారి తండ్రి సంవత్సరిక కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ కాపులమర్రి లక్ష్మణ్ బాబుపాల్గొని వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా శ్రీనగర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు ఆకులరమేష్ కు రోడ్డు ప్రమాదం జరగగా వారిని కూడా కలవడం జరిగింది. ఏ ఆపద వచ్చిన పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోరిక గోవింద నాయక్, మరియు ప్రదీప్ రావు, మాజీ ఎంపిటిసి మాచర్ల ప్రభాకర్, మల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్, శ్రీనగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు రవి, భూక్య దేవేందర్, అజ్మీర సోమ్లానాయక్, ఆకుల మల్లేష్, ఇమ్మడి సమ్మాలు, మల్లయ్య తోటవేణు, మడిపోజు సురేష్, బైకాని రాజు, తుత్తూరు మహేందర్, అజ్మీర జగన్, బిలావత్ చిరంజీవి పార్టీ కార్యకర్తలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# కేఎస్ఎం బంకు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం...

**- అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టిన కారు...**

**- ఇద్దరికీ తీవ్ర గాయాలు, ఒకరు మృతి**

**పాల్వంచ క్రైమ్, జూలై 6 ప్రభాతవార్త:**





పాల్వంచ పట్టణ పరిధిలోగల కె ఎస్ ఎం పెట్రోల్ బంక్ వద్ద గోరా రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాల్వంచ పట్టణానికి చెందిన వనపర్తి నరేష్ వయసు 40 తో పాటు మరో ఇద్దరు కొత్తగూడెం పాలిటెక్నిక్ కాలేజీలో కౌన్సిలింగ్ విధులు నిర్వహించుకొని పాల్వంచ వెళ్తుండగా వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టడంతో వనపర్తి నరేష్ అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన ఇద్దరు తీవ్ర గాయాలు పాలయ్యారు. అక్కడే ఉన్నా స్థానికులు హుటాహుటిన క్షతగాత్రులను పాల్వంచ ఏరియా ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతుడు నరేష్ కు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# గంజాయి పట్టివేత...

**పాల్వంచ క్రైమ్, జులై 6 ప్రభాతవార్త:**



పాల్వంచ రూరల్ పోలీస్ వారు పెట్రోలింగ్ నిమిత్తం వెళుతు పాల్వంచ మండలం సోములగూడెం వెళ్ళు దారిలో, వీరు నాయక్ తండ దాటిన తర్వాత జామాయిల్ తోట వద్ద ఒక నలుగురు అనుమాన వ్యక్తుల వద్ద 19 వేల రూపాయల విలువచేసే గంజాయిని పట్టుకోవడం జరిగింది. గంజాయి తరలిస్తున్న ధరావత్ చరణ్, షేక్ షాకీర్, ధర్మ సొత్ శ్రీరామ్, బానోత్ గోపి లపై కేసు నమోదు చేయడం జరిగింది. రూరల్ ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు.

# ఉద్యమనాయకురాలు మంజులను పరామర్శించిన పక్రృతి కవి జయరాజు

**కొత్తగూడెం టౌన్, జూలై 6 (ప్రభాతవార్త):**



మనం పత్రిక ఇంచార్జ్, జర్నలిస్ట్ జంపన్న సతీమణి జాడి మంజుల గత కొన్ని సంవత్సరాల నుండి గుండె, లివర్, సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఆదివారం ప్రకృతి కవి జయరాజు పరామర్శించారు. ఉద్యమంలో అండగా ఉన్న వారేరి, ప్రజా ఉద్యమంలో, పార్టీలో, తోడుగా ఉన్నవారు ఎవరు.. నీకు ఆపద వస్తే ఆదుకునే వారెవరని బాధపడి, అలాగే అతనికి జరిగిన రోజులను గుర్తు చేసుకున్నారు. ఏది ఏమైనా నా వంతుగా హైదరాబాదులో ఉన్న గుండె డాక్టర్ని సంప్రదించి నిన్ను తీసుకెళ్తానని, తమ్ముడు జంపన్న కూడా ఎంతో కష్టపడి కళాకారుడిగా, తెలంగాణ ఉద్యమంలో పాటలు పాడిన సరైన గౌరవం దక్కలేదని, ఇప్పుడు జర్నలిస్టుగా పనిచేస్తున్నటువంటి తమ్ముడు ఇకముందు అయినా అన్ని పరిస్థితులని అర్థం చేసుకుంటూ ముందుకెళ్లాలని ఆశిస్తూ, మీ కుటుంబాన్ని అండగా ఉంటానని అన్నారు.

# ఈనెల 9వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## -సిఐటియు టౌన్ కన్వీనర్ బండారు శరత్ బాబు



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు కోరారు. సిఐటియు పట్టణ కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సమావేశానికి వైవి రామారావు అధ్యక్షత వహించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి బదులు 10 గంటల పని విధానం ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకు వచ్చిందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమలు చేయాలని ప్రయత్నం చేస్తుందని ఇటువంటి కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన కోరారు. జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మె కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని అన్నారు. సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వి నర్సారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే జూలై 9 దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోసం విస్తృతమైనటువంటి కార్యక్రమాలు ప్రచారం జరుగుతోందని జులై 9 వ తారీకు జరిగే ర్యాలీని ఉద్యోగులు కార్మికులు సంఘటిత అసంఘటిత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం స్వామి, సిఐటియు నాయకులు పారేల్లి సంతోష్ కుమార్, కొలగాని రమేష్, నకరికంటి నాగరాజు, ఎస్ అజయ్ కుమార్ అప్పారి రాము, గుమ్మడి నాగరాజు, ఎస్ భూపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు శూన్యం

## -పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు రామ్ చరణ్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో డివికె భవనంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పీడీఎస్‌యూ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు దండగుల రామ్ చరణ్ పాల్గొని మాట్లాడుతూ..కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి, అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ, పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని, దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ఫ్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతులను కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకపోవడం బాధాకరమని అన్నారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకొని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్లు సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# గ్రామదేవతల జాతర ముహూర్తం ఖరారు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో రెండు సంవత్సరాలకు ఒకసారి తరతరాలుగా నిర్వహిస్తున్న గ్రామ దేవతలు మరిడమ్మ తల్లి, పోలేరమ్మ తల్లి, ముత్యాలమ్మ తల్లి జాతర పండుగలు నిర్వహించుటకు ఆదివారం ముహూర్తములను ఖరారు చేశారు. ఈ నెల 13న ఆదివారం మరిడమ్మ తల్లి జాతర, ఈ నెల 15న పోలేరమ్మ తల్లి జాతర,ఈ నెల 22న ముత్యాలమ్మ తల్లి జాతర మూడు పండుగల జాతరను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన కమిటీని గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుడ్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా తల్లి హరిబాబు, సెక్రటరీగా గోసుల వెంకటేశ్వరరావు, సభ్యులు డింగి రాంబాబు, మామిడి రాజు, గుడ్ల శివ, పిట్ట కృష్ణారెడ్డి, డింగి అప్పన్న, మద్ది అంజి, గుడ్ల తాతారావు, గుడ్ల అప్పల రెడ్డి, గూడవల్లి శ్రీనులను ఎన్నుకున్నారు. అనంతరం గుడ్ల త్రివేణి ఇంటి వద్ద అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ రెడ్డి కమిటీకి పసుపు కుంకుమ జాకెట్ పళ్లెంలో పెట్టి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరపు వీర రాఘవరెడ్డి, నటరాజస్వామి, శిరపు అప్పల రెడ్డి, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, జీరి సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

చర్ల, ప్రభాతవార్త :



ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, జూలై 9న జరిగే జాతీయ కార్మిక సమ్మెను మండలంలోని ఆటో కార్మికులందరూ జయప్రదం చేయాలని సిఐటియు అనుబంధ శ్రీ గణేష్ ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు పామరు బాలాజీ పిలుపునిచ్చారు. సమ్మె జయప్రదం కోసం మండల వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్లలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. జూలై9 ఆటోల బంద్ జయప్రదం చేయాలని విజ్ఞప్తిచేశారు.ఆటో అడ్డాలకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల కార్యదర్శి ధనసరి సంపత్, నాయకులు అశోక్ కంచర్ల సతీష్,మోతు ,విజయ్, నాగరాజు, హరిబాబు, తులసి, సంతు,మున్నా తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏఎస్పీ డివిజన్ నాయకుడు సోందె మల్లు దొర ఆదివారం ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. సరైన సౌకర్యం లేని వసతి గృహంలో ఇంకా ఎన్నాళ్లు పాఠశాలను కొనసాగిస్తారని ఐటిడిఏ అధికారులను ప్రశ్నించారు. తక్షణమే విద్యార్థులకు సౌకర్యంగా ఉండే విధంగా మరుమ్మతులు చేపట్టించాలని, లేకుంటే విద్యార్థులతోటి పాఠశాల ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే పాడైపోయిన బాత్రూంలు మోటర్ నీటి సౌకర్యం కలిపించే విధంగా మరమ్మత్తులు చేపట్టే దాకా సెలవులు ప్రకటించే పరిస్థితి ఏర్పాడవలసి ఉంటుందని ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కారం గోపాల్, వర్ష ముదరాజ్, కుంజ నాగేశ్వరావు, ఆప్కా నాగయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి ఘనంగా మండల అధ్యక్షులు నూప. రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన భారత్ మాత ముద్దుబిడ్డ జనసంగ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని వక్తలు కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నెంబర్ బాబా షాహిం, జిల్లా కార్యవర్గ సభ్యులు గూనురీ రమణ, జనరల్ సెక్రెటరీ ఇర్పా సుబ్బారావు, కార్యదర్శి ముత్తావరపు శ్రీనివాసచారి, చింతూరి విశ్వనాథం, బంధ మధు, తదితరులు పాల్గొన్నారు.






# గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్



భద్రాచలం, ప్రభాతవార్త :

సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు బిల్లులను విడుదల చేయాలి

## -ఎమ్మెల్యే డా.తెల్లంకు ఎస్ఎఫ్ఐ బృందం వినతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ అలాగే బెస్ట్ అవైలబుల్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావుకు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ అధ్యక్షతన వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే .. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూస్తానని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యస్. భూపేందర్, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్,చందు వర్ధన్, దేవ, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి ప్రతి ఒక్కరు కూడా సన్నద్ధం అవ్వాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీలో గోవిందపురం గ్రామంలో ఆదివాసి ఐక్య కార్య చరణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా ఆగస్టు 9న జరగబోయే ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి ప్రచార కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొమరం దామోదర్ రావు మాట్లాడుతూ ... ఆదివాసి పెద్దలు యువత మహిళలు ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి ప్రతి ఒక్కరు కూడా సన్నద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుంజ శ్రీనివాస్ రావు,తెల్లం హరికృష్ణ, తెల్లం భీమరాజు, కారం నవీన్,కంగల్ భద్రయ్య, తెల్లం సమ్మయ్య, తెల్లం రమేష్, పోడియం రామారావు, ఏనిక ఆదయ్య, పోడియం రామారావు, సవాలం భద్రయ్య, ఆదివాసి యువత పాల్గొన్నారు.

# పారదర్శకంగానే లబ్దిదారుల ఎంపిక

**- దళారుల మాటలకు మోసపోకండి**

**- దశల వారీగా అర్హులందరికీ ఇళ్లు**

**- కొన్ని సమస్యలున్నాయి పరిష్కరించండి**

**- ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం, జూలై 6 ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగానే జరిగిందని, దశలవారీగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల తొలివిడతలో భాగంగా లబ్ధిదారులకు హక్కుపత్రాలు, నిర్వాసితులకు పట్టాలు పంపిణీ కార్యక్రమం ఆదివారం కొత్తగూడెం క్లబ్లో మంత్రి చేతుల మీదుగా జరిగింది. ముందుగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సూచనల మేరకు లబ్దిదారుల ఎంపిక జరిగిందన్నారు. తాము ఇళ్ళిపిస్తామంటూ ఎవరైన డబ్బులు డిమాండ్ చేస్తే ప్రజలు వెంటనే పోలీస్ కేసులు పెట్టాలని సూచించారు. పేదలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తిశుద్ధితో పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి మాటిచ్చారని, ఇక్కడే ముగ్గురు మంత్రులు ఉండటంతో అనుకున్నట్లుగా అభివృద్ధి చేసుకునేందుకు వెసులుబాటు ఉంటుందన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ ఏర్పాటుతో అభివృద్ధి మరింత వేగం పుంజుకోనుందని, ఉద్యోగులకు కూడా హెచ్ఆర్ఎస్ పెరుగుతుందని, అదే విధంగా టాక్సు పెరుగుతాయని ప్రజలు భయపడుతున్నారని, ఒక్క రూపాయి కూడా టాక్స్ పెరిగే ప్రసక్తే లేదన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ప్రజలకు మేలు చేసేందుకు కలిసిమెలిసి పనిచేద్దామని అనడంతో ఇప్పుడే కాదు రాబోయే రోజుల్లో సైతం కలిసిమిలిసే ఉంటాం అని మంత్రి ప్రక్క నుండి అనండంతో సభా ప్రాంగణంలో నవ్వులు పూశాయి. కొత్తగూడెం నియోజకవర్గంలో కొన్ని సమస్యలున్నాయని, వాటిని మంత్రి పరిష్కరించాలని ఎంఎల్ కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో చొరవచూపాలని, బిపిఎల్ కోటా క్రింది సాధరణ ధరలకు వారికి స్థలాలు కేటాయిస్తే మేలన్నారు. ఒకే ఇంట్లో రెండుమూడు కుటుంబాలవారు ఉంటున్నారని, స్లాబ్ ఉన్న ఇళ్లకు మరో ఇంటిని ఇచ్చే అవకాశం లేదనే నిబంధన ఉందని, కానీ కొడుకులకు వివాహం అయితే ఈ నిబంధనల వల్ల ఇబ్బంది ఉందని, దీనిని పరిగణలోనికి తీసుకుని వివాహమైన కుమారులుంటే వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరీచేయాలన్నారు. ఇది సంగరేణి ఏరియా అని, సింగరేణి భూముల్లో చాలా కాలంగా పేదలు నివాసలు ఏర్పాటు చేసుకుని ఉన్నారని, కొందరు స్థలాలు అపుకున్నారని, అలాంటి వారు ఇల్లు నిర్మించుకోవాలంటే క్రమబద్ధీకరణ కావాలని అంటున్నారని, అలాంటివారు కూడా ఇందిరమ్మ ఇళ్లను కట్టుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాల్వచంలో జీనెం 76 వలన ప్రతీ సారి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ఇది ఇబ్బందిగా మారిందన్నారు. ఎన్నికల వచ్చినప్పుడు దానిని మ్యూట్ లో పెడుతున్నారని, ఎన్నికల తర్వాత అన్మ్యూట్ చేస్తున్నారని చెప్పారు. దీనిపైప్రత్యేక చర్యలు తీసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని మంత్రి పొంగులేటిని కోరారు. దీంతో స్పందించిన మంత్రి సమస్యల పరిష్కరానికి కృషి చేయనున్నట్లు వేధికపై నుండే హామీ ఇచ్చారు. సభా సమావేశం ప్రారంభానికి ముందు ఎంఎల్సీ హాజరైన ప్రజల మధ్యలో కలియ తిరుగుతూ అందరినీ అప్యాయంగా పలుకరించి కరచాలనం చేశారు. ముందుగా ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ మేలు చేకూరుతుందని, ఎవ్వరూ ఎలాంటి నిరాశకు గురికావాల్సి న పనిలేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పథకాలన్నీ విడతల వారిగా అందుతాయని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయ్బబ్బు, టిపిసిసి సభ్యులు నాగసీతారాములు, కోనేరు చిన్న, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, లక్ష్మీ దేవిపల్లి మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ హనుమంతరావు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ.యస్.జే. ఆధ్వర్యంలో మొహర్రం షర్బతు పంపిణీ..

**కొత్తగూడెం టౌన్ , జూలై 6 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : కొత్తగూడెం పట్టణంలోని జామియ మసీద్ లో అహలే సున్నత్వల్ జామాత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మొహర్రం పదవ రోజు, ఇమామ్ హుస్సైన్ షాహదత్ ను పురస్కరించుకుని షర్బత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షేక్ కరీం ఖాద్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం కర్బలా మైదానంలో జరిగిన భీకర యుద్ధం లో మహమ్మద్ ప్రవక్త మనమడు హజ్రత్ ఇమాం హుస్సేన్ మరియు వారి సైన్యం 72 మంది వీర మరణం పొందిన రోజు కావున వారి త్యాగాలను ను స్మరించుకుంటు ఈ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. అనంతరం మోలానా నయ్యర్ ఆషురా నమాజ్ తో పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ జిల్లా అధ్యక్షులు షేక్ కరీం ఖాద్రీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్ మోహినుద్దీన్, ప్రధాన కార్యదర్శి షేక్ యఖుబ్ ఖాద్రీ, కోశాధికారి సయ్యద్ యఖుబ్ ఉద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ హుస్సేన్ ఖాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ షమీ, మహమ్మద్ షఫీ, ఇమామ్ సాహెబ్ నయ్యర్ మోలానా, సెక్రటరీ జనరల్స్ మహబూబ్ ఖాద్రీ, అలీం ఉద్దీన్, జిల్లా కమిటీ సభ్యులు మదీన అక్తర్, మహమ్మద్ ఖాజా ఖాన్, ఆసిఫ్, షమ్షు, నీసార్, సలీం, మహమ్మద్ నయిం చిష్తీ, తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీ సామాజిక వర్గానికి మంత్రి పదవి కేటాయించని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతాం...

**- ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు**

**- సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్**



**కొత్తగూడెం టౌన్, జూలై 6 ప్రభాతవార్త:**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం జిల్లాలో పర్యటించారు. ఈ పర్యటన నేపథ్యంలో లంబాడీ సామాజిక వర్గానికి మంత్రి పదవి కేటాయించాలని సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ అడ్డుకుంటామని పిలుపునిచ్చారు. ఈ కారణంగా తమను లక్ష్మీదేవి పల్లి మండలం పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారని మండిపడ్డారు. భద్రాద్రి జిల్లావ్యాప్తంగా సేవాలాల్ బంజారా సంఘం నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారని చెప్పారు. లంబాడీ సామాజిక వర్గానికి మంత్రి పదవి కేటాయించని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతాం అని ఆయన హెచ్చరించారు. మంత్రి పదవి సాధించేవరకు సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తాం చెప్పారు. ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. లంబాడీల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ నేడు లంబాడీలను విస్మరించడం సరికాదన్నారు. తెలంగాణలో బంజారాలను అణచివేసే కుట్ర జరుగుతోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శ్రీనివాస్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య హరీష్ నాయక్ , జిల్లా కార్యదర్శి ధరావత్ నాగరాజు నాయక్, మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిని భాయ్, రాష్ట్ర కార్యదర్శి బట్టు వీరన్న నాయక్, రాష్ట్ర కోశాధికారి తేజావత్ రవికుమార్ నాయక్, రాష్ట్ర విద్యార్థి భాగం బోడ శ్రీనివాస్ నాయక్, సేవలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా ప్రచార కార్యదర్శి లాలు నాయక్, ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# హక్కుల కోసం కొట్లాడుతాం...

**- రాజ్యాధికారం ఇచ్చిన కాంగ్రెస్ బంజారా లకు రాజ్యం లో భాగం ఇవ్వరా..?**

**- మా సొమ్మును వేరే శాఖలకు ఎలా కేటాయిస్తావ్ రేవంత్ రెడ్డి**

**- భూక్య సంజీవ్ నాయక్ సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు**



**కొత్తగూడెం టౌన్, జూలై 6 ప్రభాతవార్త:**

భవిష్యత్తు ఉద్యమానికి ముందుకు పోతా.... హుస్సేన్ నాయక్...దేశానికీ సైనికులు ఎలానో సబ్బండా వర్ణాలకు సేవాలాల్ సేన సంఘం అలాగా..... సంజీవ్ నాయక్,,,.. ప్రభుత్వము తన మ్యానిపేస్ట్ ఒక్కసారి అయినా చుడాలే అనీ, మంత్రి పదవులు కోసం చేతులు చాచల్సి న అవసరం లేదు అనీ. మనం మన హక్కుల కోసం కొట్లాడి మనం సాదించుకోవాలి అనీ, ఏకపక్షంగా బంజారాలు కాంగ్రెస్కు ఓట్లు వేస్తే ఈ ప్రభుత్వం అన్యాయం చేసిన విషయాన్ని గుర్తు చేశారు గోర్ బోలిని ఐదోవ(5) షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు,...,, పాల్వంచ పట్టణ పరిధి బంజారా భవన్ లో పాల్వంచ మండల అధ్యక్షులు పరమేష్, జిల్లా అధ్యక్షులు మాలోత్ శివ నాయక్, యువ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ భరత్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది, ఈ సందర్భంగా 1), భూక్య సంజీవ్ నాయక్ మాట్లాడుతూ ......2), బానోత్ హుస్సేన్ నాయక్ నూతన రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుత నన్ను నమ్మి రాష్ట్ర బాధ్యత ఒప్పాజెప్పిన సంజీవ్ నాయక్ ఆలోచన, సంఘ నిర్మాణానికి, కట్టుబాట్లు తగ్గట్లు ముందుకు సాగుతానని, రాష్ట్ర వ్యాప్తంగా సేవాలాల్ సేన కమిటీ నిర్ణయం కు గౌరవిస్తూ ముందు వెళ్తానని పేర్కొన్నారు.... 3), రమేష్ రాథోడ్ మాట్లాడుతూ సేవాలాల్ సేన ఆశయాలు, లక్ష్యాలు దిశ నిర్దేశం చేశారు, జిల్లాల వారీగా కమిటీ నిర్మాణం, 9అనుబంధ సంఘాల బాధ్యతలు గుర్తు చేసారు, లగచర్ల, పోడుకు తోడు పాద యాత్ర, సంత్ శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15 ప్రభుత్వ అధికార జయంతి, తండాల పంచాయితీ సాధించిన సంజీవ్ నాయక్, సేవాలాల్ సేన సంఘము గొప్పతనం అనీ కొనియాడారు,.సభ అధ్యక్షుడు బానోత్ రాములు నాయక్ టియస్ టిటీఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వహించారు,.. రైతుసేవ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ నూతన రాష్ట్ర అధ్యక్షులకు స్వాగతం పలికి నారు, ఉద్యోగ సేన రాష్ట్ర అధ్యక్షులు బాబులాల్ నాయక్ కార్యక్రమ విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు, గుగులోత్ దేవిలాల్ నాయక్ మాట్లాడుతూ 60 నియోజకవర్గములో ఓట్ల ద్వారా ప్రభావితం చేయగల బంజారాలకు కనీసం మంత్రి పదవి ఇవ్వకపోవడం దారుణం అన్నారు,, ..చీమల సత్యనారాయణ. తుడుం దెబ్బ నాయకులు మాట్లాడుతూ సేవాలాల్ సేన ఆశయాలు గొప్పవని, అన్నీ సామాజిక, కులాల హక్కుల కోసం కొట్లాడే సంఘము అనీ అందుకే వర్గ విభేదాలు వదిలి ముందుకు వెళ్తున్న సేవాలాల్ సేన సైనికులు అని కొనియాడారు ,,సేవాలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర ధ్యక్షులు భూక్య బాబూలాల్ నాయక్, మాట్లాడుతూ బివీ వివీ 3 స్థానం లో మారో బివీ తెచ్చి గిరిజన ఉద్యోగస్తులకు న్యాయం చేయాలనీ, సేవాలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సపవాట్ బాలకృష్ణ మాట్లాడతూ ఉద్యోగ సమస్య పరిష్కరించాలని నూతన కమిటీ బాధ్యత ను ఖచ్చితంగా పాటిస్తామని తెలిపారు,, ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ఇంచార్జ్ సైదా నాయక్, వ్యవస్థాపక సభ్యులు స్వరాజ్ నాయక్, బానోతు కిషన్ నాయక్, బాబూలాల్ నాయక్, బాలకృష్ణ చౌహన్, తేజావత్ మోహన్, రామారావు, భాస్కర్ నాయక్, గాదె నర్సిరెడ్డీ, ఉపాధ్యాయ సంఘ నాయకులు కె, వెంకటేశ్వర్లు, తేజావత్ రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూలై 6 (ప్రభాతవార్త):**

పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రముఖ స్వతంత్ర సమర యోధుడు, మాజీ ఉప ప్రధాని, దివంగత బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అనగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి



చేశారన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ కార్యకర్తలు పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని కొత్వాల పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి కుమార్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కే ఆచార్యులు, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, కాపా శ్రీను, వాసు మల్ల సుందర్రావు, సందు ప్రభాకర్, ధర్మసోత్ ఉపేందర్, దాసరి యాకయ్య, మాలోత్ కోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**పాల్వంచ టౌన్, జూలై 6 (ప్రభాతవార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ కృషిని తెలియజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారతదేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన గొప్ప దేశభక్తుడు. దేశ సమగ్రతకు, ఐక్యతకు జీవితాన్ని అర్పించిన మహానుభావుడు. కాంగ్రెస్ పాలనలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఉన్న పరిస్థితుల్లో భవిష్యత్తులో దేశ సమగ్రత దెబ్బతినకూడదని , ఒకే జెండా - ఒకే రాజ్యాంగం అవసరమని గళమెత్తిన ధీరుడు. 1951లో భారతీయ జనసంఘ్‌ను స్థాపించి, హిందూ జాతీయవాదానికి బలమైన స్థాయిని కల్పించిన రాజనీతిజ్ఞుడు." అని అన్నారు. దేశాభివృద్ధికి, సమగ్రతకు రాజకీయాలు వినియోగించాలి అనే దృక్పథం అప్పటినుంచే ఆయనలో ఉంది. అదే దారిలో నేడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సబ్



కా సాథ్ - సబ్ కా వికాస్ - సబ్ కా విశ్వాస్ - సబ్ కా ప్రయాస్ నినాదాలతో కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా దేశ అభివృద్ధికి పాటుపడుతున్నారు." అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శులు భూక్యా సీతారాం నాయక్, యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, కొత్తగూడెం నియోజకవర్గ కోకన్వీనర్ బుడగం రవి కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు దోమల రమేష్, కిసాన్ మోర్చా నాయకులు భూక్యా వెంకట్ జిల్లా కౌన్సిల్ మెంబర్ దున్నపోతుల రాజు, కాల్వ ప్రసాద్, బత్తుల వెంకటేశ్వరావు, గుండు రాజు, బానోత్ వెంకట్, నాగూర్ మీరా, శేఖర్, గిరి గౌడ్, గంధమల్ల రాము, ప్రతాప్, వెంకన్న, సీతారాములు, వెంకటేష్, డి. శ్రీను, క్రాంతి తదితరులు.

# 9న దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- 29 కార్మిక చట్టాల పరిరక్షణకై ఉద్యామిద్దాం**

**ములకలపల్లి, జూలై 6 (ప్రభాతవార్త):**

9న దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి యూసఫ్ లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు, ఏఐటీయూసీ, టియుసిఐ, కార్మిక యూనియన్ల ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశం లో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ఖండించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కార్మిక హక్కులను చట్టాలను కాలరాసే ప్రయత్నం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక




చట్టాలను హరించే విధంగా కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు యాజమాన్యానికి అనుకూలంగా కార్మికులకు పని గంటలు పెరిగే ప్రమాదం కార్మికులు తమ హక్కులు పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రములో సిఐటియు, ఏఐటీయూసీ, టియుసిఐ మండల కమిటీల ఆధ్వర్యంలో జరిగే భారీ కార్మిక ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నరాటి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి పోతుగంటి లక్ష్మణ్, ఏఐవైఎఫ్ నాయకులు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పనిలో అన్నదాతలు నిమగ్నం...

**- పత్తి చేలో పై పాట్లు...**

**- వరి నారుమడులను సిద్ధం చేస్తున్న యువ రైతులు**

**చండ్రుగొండ (ప్రభాతవార్త :**

మండలంలో అన్నదాతలు ఆనందంతో పత్తి చేనులలో పై పాట్లు తో పాటు వరి నారుమట్లను సిద్ధం చేస్తు న్న మండల రైతాంగంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం చండ్రుగొండ మండలంలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరము అధికంగా పత్తి సాగు చేస్తున్నారు అని సాక్షాత్ వ్యవసాయ శాఖ అధికారులే చెప్పుకొస్తున్నారు ఈ సంవత్సరం కాస్త వానలు ఆలస్యము అయిన..... సరే తరువాత రైతులకు అనుకూలంగా వానలు కురవడంతో అన్నదాతలు ఆనందంతో పత్తి విత్తనాలు పెట్టడం అవి మొలసి పెరిగి పైపాటు చేసే దశకు రావడం..... గత వారం రోజులుగా కురుస్తున్న వానలు మూడు రోజుల నుండి కాస్త తెరా ఇవ్వడంతో రైతులు ఎక్కడ చూసినా. పత్తి చేనులో అరకలతో పై పాట్లు చేస్తున్నారు మరికొందరు మినీ ట్రాక్టర్ సాయంతో పైపాట్లు చేస్తుండగా మరికొందరు రైతులు పత్తి మొక్కలకు చీడ పీడ. రాకుండా ఉండేందుకు పత్తి



మొక్కలకు పై మందులు పిచికారి చేస్తున్నారు ఇంకొందరైతే మిర్చి నారు మట్లను ఏర్పాటు చేస్తూ మిర్చి విత్తనాలు నాటుచున్నారు. ఇంకొందరైతే వరి నారుమళ్ళను ట్రాక్టర్ తో దున్నిన తర్వాత పశువులు లేకుండా అరకకు వాడే కానీ సాయంతో రైతే దుక్కుటద్దుగా మారి. నారుమడి నీ సదును చేస్తున్నారు ఇలా మండలములోనే అన్నదాతలందరూ వివిధ వ్యవసాయ పనిలో నిమగ్నమైనారు వ్యవసాయ శాఖ అధికారులు కూడా అన్నదాతలకు కాస్త పంటలపై అవగాహన కల్పిస్తుంటే బాగుంటుందని కొందరు అన్నదాతలు ప్రభాతవార్తకు చెప్పుకొస్తున్నారు. ఈ సంవత్సరం సకాలంలో వానలు వస్తాయని అన్నదాతలు ఆనందంతో ఎదురుచూస్తున్నారు.




# బిజెపి ఆధ్వర్యంలో జనసంఘనేత డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీకి జయంతి వేడుకలు

**- చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి**

**పాల్వంచ టౌన్, జూలై 6 (ప్రభాతవార్త):**



పాల్వంచ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జనసంఘ నేత డాక్టర్ శామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా దివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడని పేర్కొన్నారు. 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడని. హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందడని అన్నారు.. కలకత్తా విశ్వవిద్యాలయం కులపతిగా పనిచేసిన అశుతోష్ ముఖర్జీ కుమారుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీ కోల్‌కత లోనే ఉన్నత విద్యాభ్యాసం అభ్యసించరని అన్నారు. అఖండ భారతావని కొరకు తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలారని, ఆశయ సాధన కోసం నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అనంతరం పాఠశాలలో 11 మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి వంశీ, ఉపాధ్యక్షులు నర్సుదాస్,, పట్టణ ఉపాధ్యక్షులు తాటికొండ కళ్యాణ్, పట్టణ ఉపాధ్యక్షులు మత్తబోయినమహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి

**లక్ష్మీదేవిపల్లి, జూలై 6 (ప్రభాతవార్త):**



భారత రాజకీయ చరిత్రలో ప్రముఖుల్లో ఒక్కరైనా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా లక్ష్మీదేవి పల్లి మండలం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘన నివాళి అర్పించారు అనంతరం లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ శ్యాం ప్రసాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు మన జ్ఞాపకార్థంగా మొక్కలు నాటారు ఆయన జ్ఞాపకార్థంగా మొక్కలు నాటారు ఈ సందర్భంగా గాంధీ నాయక్ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన అనంతరం అప్పటి ప్రధాని నెహ్రూ కాశ్మీర్ కు ప్రత్యేక హోదా ఇవ్వడాన్ని శ్యాం ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు స్వయం ప్రతిపత్తికి వ్యతిరేకంగా పాదయాత్ర నిర్వహించిన సమయంలో ఆయనను అరెస్టు చేసి జైల్లో తుది శ్వాస విడిచేలా చేశారని దివ్యబట్టారు ఇది కాంగ్రెస్ పార్టీ కుట్రని ఆరోపించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రెడ్డెం నవీన్ కుమార్, ధనలక్ష్మి, రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 30 ఏళ్లు దాటితే నూటికి 20 మందికి బీపీ, షుగర్

- యుక్త వయస్సులోనే వ్యాధులు
- 58వ బీపీ, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు విజయవంతం
- బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం
- ప్రముఖ బీపీ, షుగర్, జనరల్ వైద్య నిపుణులు

డాక్టర్ టి.పవన్ కుమార్



**బోనకల్, ప్రభాతవార్త :**

30 ఏళ్లు దాటితే నూటికి 20 మందికి బీపీ, షుగర్ బారిన పడుతున్నారని ప్రముఖ బీపీ, షుగర్, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ టి పవన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశ రావు జ్ఞాపకార్థం ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించే బీపీ, షుగర్, కంటి 58వ ప్రత్యేక క్యాంపు ఆదివారం విజయవంతమైంది. ఈ సందర్భంగా వైద్యులు టి పవన్ కుమార్ మాట్లాడుతూ మారిన జీవన శైలి,ఆహారపు అలవాట్ల మార్పులతో 30 ఏండ్లు దాటగానే బీపీ, షుగర్ వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో 30 ఏండ్లు దాటిన వారికి నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ పై ( ఎన్సీడీ) హెల్త్ డిపార్ట్మెంట్ సర్వే నిర్వహిస్తోందని అన్నారు. ఈ సర్వే లో నూటికి 20 మంది కి పైగా బీపీ, షుగర్ పడుతున్నారని, ఏటా బీపీ, షుగర్ వ్యాధుల బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతున్నట్లు సర్వే వెల్లడించ్నిదని అన్నారు. గతంలో బీపీ, షుగర్ వ్యాధులు 50 నుంచి 60 ఏండ్లు దాటితే వచ్చేవని, కానీ ప్రస్తుతం యుక్త వయస్సులోనే బీపీ, షుగర్ వస్తుందని తెలిపారు. 30 ఏండ్లు దాటితే వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం జీవన శైలిలో వచ్చిన మార్పులేనని అన్నారు. శరీరానికి తగిన శ్రమ లేకపోవటం, అధికంగా ఒత్తిడికి గురి అవుతుండటం, తీసుకునే ఆహారం, జంక్ ఫుడ్, కూల్ డ్రింక్స్ వంటి వాటికి అలవాటు పడి రోగాలను కొని తెచ్చుకుంటున్నారని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ వైద్య సేవలు అభినందనీయమని, ప్రతి ఒక్కరూ ట్రస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్యాంపు లో వైద్యులు టి పవన్ కుమార్ 100 మంది పేషంట్ల కు వైద్య సేవలు అందించగా నెలకు సరిపడ మందులను క్యాంప్ సహాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల కార్యవర్గ సభ్యులు ఆ కె న పవన్ , ఏలూరి పూర్ణ చంద్, కొంగర కృష్ణయ్య, సిపిఎం నాయకులు బోయినపల్లి వీరబాబు, బూర్గుల అప్పాచారి, షేక్ ఖాదర్ బాబు, ఉపాధ్యాయులు కొమ్ము శ్రీనివాసరావు, క్యాంపు సహాయకులు యంగల గిరి, ఉజ్వల చరణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనే సిపిఐ లక్ష్యం

- మధిర మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల




**మధిర, జూలై 6 ప్రభాతవార్త :**

దేశంలో సమసమాజ స్థాపనే లక్ష్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డిఅన్నారు.ఆదివారం మధిర రిక్రియేషన్ క్లబ్ లో సిపిఐ మధిర మండల 18వ మహాసభ పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు అధ్యక్షతన జరిగింది.మహాసభ ప్రారంభానికి ముందు సభా ప్రాంగణంలో నల్లబోతు రత్తమ్మ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సభలో జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ,దేశంలో రోజురోజుకు ఆర్థిక సమానతలు పెరిగిపోతున్నాయని,కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నారని అన్నారు.బీజేపీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ప్రధానంగా కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించడాన్ని తీవ్రంగా ఖండించారు.ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను హతమార్చుతున్నట్లు ఆరోపించారు.దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని, నిత్యవసర సరుకుల ధరలను ప్రతి ఒక్క సామాన్యుడికి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో తాగునీరు,విద్య, వైద్యం మరింత మెరుగుపడాలన్నారు.ప్రజా బాగస్వామ్యం లేకుండా విజయాలు సాధించలేమని, ప్రజా సమస్యల కోసం పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సూచించారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఏపూరి రవీందర్ తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చావా మురళీకృష్ణ,ఎంపి రహీం మడపల్లి లక్ష్మణ్, జల్లా బ్రహ్మం,పరుచూరి రాము సిపిఐ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో జోరుగా వడ్డీ వ్యాపారం

- చిరు వ్యాపారులే వారి టార్గెట్
- ఉద్యోగస్తులను కూడా వదలని వైనం
- పెద్దమనుషుల ముసుగులో వడ్డీ వ్యాపారం
- చూసి చూడనట్లుగా ప్రభుత్వ యంత్రాంగం

**పాల్వంచ టౌన్ , జూలై 6 ప్రభాతవార్త:**

భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండు రూపాయలకు మించి వడ్డీ వసూలు చేయకూడదనే నిబంధన ఉన్నప్పటికీ అవేవీ తమకు పట్టనట్టుగా వ్యవహరిస్తున్న వడ్డీ కాసురులు. ప్రధానంగా వీధి వ్యాపారం చేసుకునే చిన్న చిన్న వాళ్లకు అప్పులు ఇచ్చి సాయంత్రానికి అధిక మొత్తంలో వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. వీధి వ్యాపారస్తులు రోజంతా ఎండనక వాననక కష్టపడి సంపాదించిన మొత్తం వడ్డీ వ్యాపారస్తులకే కట్టవలసి వస్తుందని వాపోతున్నారు. వీరి ఆగడాలు చిన్న చిన్న వ్యాపారస్తులే కాకుండా గవర్నమెంట్ ఉద్యోగస్తులు సైతం బలవుతున్నారు. పాల్వంచ పట్నంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు తమ కుటుంబ అవసరాల కోసం వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించగా అదే తనువుగా అధిక మొత్తంలో వడ్డీలు వసూలు చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారు.వడ్డీ ఇచ్చే సమయంలో ఉద్యోగస్తుల నుండి కాళీ ప్రాంసరీ నోట్, చెక్కులే కాకుండా వారి వద్ద నుండి ఏటీఎం కార్డు తీసుకొని నెలల డబ్బులు డ్రా చేస్తూ ఉన్నారు. ఏటీఎం కార్డులు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర ఉన్నప్పుడు తమ రోజువారి అవసరాలకు సైతం డబ్బులు దొరక్క తీవ్ర మనో వేదనకు గురి అవుతున్నమన్నారు. పట్టణంలోని కొంతమంది పెద్దలు రాజకీయ ముసుగులో వడ్డీ వ్యాపారం చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. పేరుకు రియల్ ఎస్టేట్ మరియు ఇతర ఆఫీసులు నడుపుతూ ప్రధాన ఆదాయ వనరుగా వడ్డీ వ్యాపారం చేయడం కొసమెరుపు. ఈ వడ్డీ కాసురుల ఆగడాలు రోజురోజుకు భరించలేని వారు గతంలో ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలను అనేక ఉన్నాయని పట్టణ ప్రజలు అభిప్రాయపడ్డారు. అధిక వడ్డీ వ్యాపారస్తులపై ప్రత్యేక దృష్టి సారించి పేదలను వారి నుండి కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి అధికంగా వడ్డీలు వసూలు చేసే వ్యాపారస్తులపై ప్రత్యేక నిఘ విధించి ప్రజలను వాళ్ల ఆస్తులను కాపాడాలని ప్రాధాయపడుతున్నారు.

# ప్రజావాణి కి అధికారులు సకాలంలో హాజరు కావాలి..

**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 6 ప్రభాతవార్త:**

జూలై 07వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని



జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.




# ఈ నెల 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి..

- బికెఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడిపల్లి

**బోనకల్, ప్రభాతవార్త :**



ఈ నెల 9న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని బికెఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడిపల్లి యేసు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో అఖిల పక్ష పార్టీల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పగిడిపల్లి యేసు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని, తదితర డిమాండ్ల సాధన కోసం జాతీయ కార్మిక సంఘాలతో పాటు, రాష్ట్ర కార్మిక సంఘాలు, వివిధ సంస్థలు, ఫెడరేషన్లు జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పిలుపునిచ్చాయని అన్నారు. ఈ సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేశంలో బిజెపి నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి, కార్మికుల శ్రమను కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని అన్నారు. దానిలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం చేస్తుందని, ముందు తరాల కార్మిక వర్గం పోరాడి రక్త తర్పణ చేసి హక్కులు, చట్టాలు సాధిస్తే, నేడు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మిక హక్కులను ఆరాయడానికి పూనుకున్నదని అన్నారు. బడా పారిశ్రామికవేత్తలకు వేల కోట్ల రూపాయలను రాయితీలు కల్పిస్తూ డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యవసర సరుకుల తదితర ధరలను పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టవలిసిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందని అన్నారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు బంధం శ్రీనివాసరావు, సిఐటీయూ మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, ఎఐకెఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి షేక్ ఖాదరా బాబు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు బూర్గుల అప్పాచారి, ఐజెయూ మండల నాయకులు ఆకెన పవన్, కొమిని సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06 :**



మణుగూరు మండలం తిర్లాపురం గ్రామంలో ఆదివారం బీజేఉపీ ఆధ్వర్యంలో భారతీయజనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రకార్యవర్గసభ్యులు జంపన సీతారామరాజు పాల్గొని మాట్లాడుతూ.. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ దేశసమగ్రత, సమైక్యత కోసం తనజీవితాన్నే అర్పించారన్నారు. ఆయన జయంతి కార్యక్రమంలో భాగంగా ప్రతిగ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పట్టా భిక్షపతి, ప్రధాన కార్యదర్శి మందపాటి మురళీమోహన్‌రాజు, ఏనిక రామచంద్రయ్య, చింతల శ్రీరామ్, వసంత్, రాము, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దీపకం బుక్స్ సక్సెస్

**-రెండవ విడత బుక్స్ రిలీజ్**
**-గిరి బిడ్డల విద్యా ప్రగతికి దోహదం**
**-పిఓ రాహుల్‌పై ప్రశంసల జల్లు**

భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన ప్రాథమిక విద్యపై ఐటిడిఏ పీవో బి.రాహుల్ స్ట్రాంగ్ ఫోకస్ పెట్టారు. ఈ దశలోనే సరైన పునాదులు పడాలని సమాలోచనలు జరిపారు. తత్ఫలితమే నూతన పుస్తకాల ఆవిష్కరణ తొలి దశలో ప్రవేశపెట్టిన ఉద్దీపకం పుస్తకాలు భారీ సక్సెస్ అవ్వటంతో రెండవ దశ పుస్తకాలు రెడీ చేసి రిలీజ్ చేశారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, అంతకు ముందు రోజు గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ తో కలిసి హైదరాబాదులో ఉద్దీపకం 2 బుక్స్ విడుదల చేశారు. ఇవి ఇక పిల్లలకు అందుబాటులోకి రానున్నాయి.

**-ఉద్దీపకం పుస్తకాలు సక్సెస్**

భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో గిరిజన



బాలబాలికల ఉజ్వల భవిష్యత్తుకు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఇదివరకే ఉద్దీపకం1 వర్క్ బుక్కులను అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. గిరిజన విద్యాసంస్థల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిన నేపథ్యంలో పిల్లలు చదువులో వెనుకబడి పోకుండా ఉండేందుకు పిఓ భారీగా కసరత్తులు చేశారు. కాస్త కష్టతరంగా ఉండే ఇంగ్లీషు, గణితంపై గిరిజన పిల్లలు పట్టు సాధించేందుకు 3,4,5 తరగతుల పిల్లలకు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఉద్దీపకం పేరున పుస్తకాలను తయారు చేయించారు. వీటిని అందుబాటులోకి తీసుకురావడంతో గిరిజన పిల్లలు ఆయా సబ్జెక్టులో చక్కగా రాణిస్తున్నారు.

పునాది స్థాయిలోనే గట్టి విద్యను గిరిజన పిల్లలకు అందజేస్తున్నారు. కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు తదితర వాటిని సులువుగా నేర్పిస్తున్నారు. పిల్లలు కూడా ఆయా సబ్జెక్టుల్లో పట్టు సాధిస్తున్నారు. ఇంగ్లీష్ భాషపై కూడా నైపుణ్యాలను పెంపొందించుకుంటున్నారు. ఈ క్రమంలో ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో ఈ సంవత్సరం ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు, ఐటీడీఏ పీవో రాహుల్ ఉద్దీపకం 2 బుక్స్ కూడా రూపొందించి వాటిని పిల్లలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇది గిరి బిడ్డలకు ఎంతగానో ఉపకరించనున్నాయి. భద్రాచలం ఐటీడీఏ పరిధిలో గిరిజన విద్యా సంస్థల్లో ఇప్పటికే కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంను రూపొందించి అమలు చేసి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో అమలుకు ఆదర్శంగా నిలిచిన భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఉద్దీపకం పుస్తకాల ప్రయోగంలో కూడా భారీ సక్సెస్ సాధించారని చెప్పవచ్చు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పిఓ రాహుల్ నూతన పుస్తకాల రూపకల్పన పట్ల తీసుకున్న చర్యలను ప్రశంసిస్తున్నారు.

# హై లెవెల్ బ్రిడ్జి కి మంత్రి శంకుస్థాపన

**-నిధులను దుర్వినియోగం చేసిన టిఆర్ఎస్**

లక్ష్మీదేవి పల్లి జూలై 6 ప్రభాతవార్త:

లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం, చింతపెంటి గూడెంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...గత పది సంవత్సరాలు పాలించిన నాయకులు 8 లక్షల 19 వేల కోట్ల అప్పులు చేశారు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో కొన్ని అమలు చేశాం,రాబోయే రోజుల్లో మిగిలిన పథకాలు అమలు చేస్తాం..రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు సన్న వడ్లకు 500 బోనస్, రేషన్ కార్డుకు సన్నబియ్యం లాంటి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.. కొద్దిరోజుల క్రితమే అర్హులైన రైతులందరి ఖాతాల్లో ఎకరానికి రూ. 12వేల చొప్పున తొమ్మిది వేల కోట్ల రూపాయలు వేయడం జరిగింది . పేదవారి ప్రభుత్వంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తాం.



# మత్తులో భవిష్యత్‌ను కోల్పోతున్న యువత

**-తల్లి తండ్రులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న యువత**
**-మత్తులో చిత్తు అవుతున్న జీవితాలెన్నో**
**-గ్రామీణ ప్రాంతాల్లోమధ్యానికి బానిస అయి 10 వ తరగతి వరకే చదువులు**

పెనుబల్లి, జూన్05, ప్రభాతవార్త:

మాదక ద్రవ్యాలు అనగా తాత్కాలిక ఆనందాన్ని ఇచ్చి మానవ శరీరానికి హాని కలిగించే కొన్ని పదార్థాలు. వీటిని ప్రపంచమంతా డ్రగ్స్ అని వ్యవహరిస్తారు. మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదమైన వ్యసనము (ఆడిక్షన్ ). ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనది. ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావం చూపిస్తాయి .

గత సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా 1564 సంవత్సరాల వయస్సు గల 300 మిలియన్లకు పైగా ప్రజలు మాదకద్రవ్యాలను ఉపయోగించారని అంచనా. గత దశాబ్దంలో గంజాయి వాడకం 25 పెరిగింది, ఫెంటానిల్ మరియు మెథాంఫెటమైన్ వంటి సింథటిక్ ఓపియాయిడ్లపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పదార్థ వినియోగ రుగ్మతలు ఉన్న 8 మందిలో ఒక్కరు మాత్రమే చికిత్స పొందుతున్నారు, ప్రపంచవ్యాప్త మాదకద్రవ్య వ్యాపారం ఏటా 400 బిలియన్లకు పైగా సాగుతుంది, వ్యవస్థీకృత నేరాలు, అవినీతి మరియు హింసకు ఆజ్యం పోస్తోంది.వీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారు. ఒకసారి దీనికి బానిసలైన తర్వాత వీటిని సంపాదించడానికి ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికి సైతం వెనుకాడరు. మాదక ద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్స్టెన్సస్ చట్టాన్ని చేసింది. ఈ మత్తు మందులు పండించేవారు, వ్యాపారం చేసేవారు, కలిగివున్నవారు చట్టపరంగా కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుంది.కానీ ప్రభుత్వాలు చేసిన చట్టాలు ఏదో ఒక



రూపంలో వారికి చుట్టాలు గా మారి శిక్షలు అనుభవించేవారిని వేళ్ళ మీద లెక్క పెట్టవచ్చును. హాలుసినోజెన్లు తీసుకున్నప్పుడు మనిషి వాస్తవ పరిస్థితికి భిన్నంగా ఆలోచించేలా చేస్తాయి. డెలిరియం అనే దశకు దారి తీసిన తర్వాత రాత్రికి, పగటికి తేడా తెలియదు. ఉదాహరణకు చేతిలో ఫోన్ లేకపోయినా ఫోన్ ఉన్నట్లు ఊహించుకోవడం, కిటికీలను ద్వారాలని భావించడం, లేని మనుషులను ఉన్నట్లుగా ఊహించుకోవడం లాంటివి జరుగుతూ ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. డిస్అస్సోసియేటివ్ అనస్తెటిక్స్ లాంటివి తీసుకోవడం వల్ల నొప్పి తెలియకుండా చేస్తాయి. నార్కోటిక్ అనాల్జెసిక్స్ వాడటం వల్ల నొప్పి తగ్గి ఉద్రేకాన్ని కలిగిస్తాయి. ఇవి తీసుకునే వారి భావోద్వేగాలు మారిపోతూఉంటాయి. ఓపియం (నల్ల మందు), కొకైన్, హెరాయిన్, డెమెరాల్, డార్వోన్, మార్ఫిన్, మేథాడోన్, వికోడిన్, ఆక్సీకోన్టిన్ ఈ తరహా పదార్థాలు అన్ని మాదక ద్రవ్యాల కిందకు వస్తాయి. మాదకద్రవ్యాలకు అలవాటు పడటం వల్ల ఆకలి తగ్గిపోతుంది. నిద్ర పట్టదు. అల్సర్లు, క్రాంప్సు వస్తాయి. జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది. నిద్రలో సమస్యలు, మానసిక ఒత్తిడి, మూడ్ స్వింగ్స్, అందరితో పోట్లాటలు చేస్తారు. చేతులు, కాళ్ళు వణకడం

తడబాటు కలుగుతుంది. కళ్ల కింద నల్లని వలయాలు ఏర్పడతాయి. కొంత మంది డ్రగ్స్ కొనుక్కోవడం కోసం దొంగతనాలు చేయడం కూడా మొదలుపెడతారని వైద్యులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం, ఐక్యరాజ్యసమితి మాదకద్రవ్యాలు మరియు నేరాల కార్యాలయం ప్రపంచ అవగాహన ప్రచారాలు మరియు విధాన సిఫార్సులకు మార్గనిర్దేశం చేయడానికి ఒక థీమ్‌ను నిర్దేశిస్తుంది. 2025 అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం 2025 నినాదం: "గొలుసులను విచ్ఛిన్నం చేయడం: నివారణ, చికిత్స మరియు అందరికీ పునరుద్ధరణ" ఈ నినాదం సమాజ మద్దతు, ఆరోగ్య సంరక్షణ యాక్సెస్ మరియు మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణాను పరిష్కరించడంలో ప్రపంచ సంఘీభావం యొక్క అవసరాన్ని నొక్కి చెబుతుంది. డ్రగ్ వినియోగం వల్ల జరిగే నష్టాలను వివరించేందుకు ప్రతి ఏటా జూన్ 26న మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరుపుతున్నారు. ప్రస్తుతం గంజాయి వినియోగం కూడా ఎక్కువ అయింది. సిటీల్లో రేవ్ పార్టీలసంస్కృతిపెరుగుతుంది. పిల్లలు తల్లి తండ్రుల వద్ద ఉండకుండా చిన్న తనం నుండి వారికి దూరం ఉండి చదువుకోవడం, ఒత్తిడిని తట్టుకునేందుకు డ్రగ్స్ వినియోగం పెరిగినట్లు వివిధ నివేదికలుచెబుతున్నాయి. డ్రగ్స్ ను నియంత్రణ చేయడానికి ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు మీ కూతురు మంత్రం గాను ఖండితులకు చర్యలుగానే ఉంటున్నాయి తప్ప ని నిర్ణయాలు తీసుకోవడంలో అధికార అధికార యంత్రాంగాల వైఫల్యం ఉందని వీటి వల్ల నాశనం అవుతున్న ఎంతో మంది జీవితాలు, తనువు చాలిస్తున్న విద్యార్థులు జీవితాలు చెప్పకనే చెబుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులైన కుటుంబ నేపథ్యం కలిగిన కుటుంబాలనుంచి వచ్చిన విద్యార్థులు గ్రామాల్లో 24 గంటలు బార్ల తెరిచి ఉన్న బెల్ట్ షాపుల నుండి వైన్ షాపుల నుండి మద్యం

లాంటి లక్షణాలు కనిపిస్తాయి. జుట్టు ఎండిపోతుంది, వయ ను మీరిపోయినట్లు కనిపిస్తారు. మాటల్లో

లభించడంతో మద్యానికి అలవాటు అయిన విద్యార్థులు పదో తరగతితోనే తమ చదువును ముగించి ఎంతోమంది తల్లిదండ్రులకు తీవ్ర మనోవేదనను మిగుల్చుతున్నారు. గ్రామాల్లోని యువత తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల్సిన వయసులో దుర్ వ్యసనాలకు బానిసై బాల్యంలోనే జీవితాలను కోల్పోతున్నారు. పల్లెటూర్లలో తండాలలో కాలనీలలో విద్యార్థులు 8 9వ తరగతి నుండి మద్యపానానికి అలవాటు పడి తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాల్సిన సమయంలో నిత్యం వారిని వేధిస్తూ వారి జల్సాల కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తూ ఖరీదైన మొబైల్ ఫోన్లో ఖరీదైన బైకులు ఇలా అనేక రకాలుగా తమ తల్లిదండ్రులను వేధిస్తూ జల్సాలు చేస్తున్నారు. తమ కొడుకులు తాము అడిగిన విధంగా డబ్బులు ఇవ్వకపోతే ఎక్కడ ఆత్మహత్యలకు పాల్పడతారని భయపడి తమ జీవనాధారమైన భూములను సైతం అణా కానికి తెగ నమ్మి వారు కోరిన కోరికలు తీర్చడం తల్లిదండ్రుల వంతు అవుతుంది. ఇలా జల్సాలు కలవాడు పడిన యువత ఇంటిలో సొమ్ము దొరకనప్పుడు దొంగతనాలకు సైతం పాల్పడి నేరస్తులుగా దొరుకుతూ, చివరికి వారి జీవితమే నేర జీవితం గా మారిపోతుంది. అదేవిధంగా చిన్నవారి నుండి పెద్దవారి దాకా కాటికి కాళ్లు చాపిన వారు సైతం ఐపీఎల్ బెట్టింగులు ప్రో కబడ్డీ బెట్టింగులు నెంబర్లు ఆట ఇలా అనేక రకాల వాటి మీద బెట్టింగులు వేస్తూ ఆర్థికంగా ఆర్థికంగా నష్టపోయి ఇంట్లో చెప్పలేక అప్పులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకున్న జీవితాలు ఎన్నో,మరెన్నో విద్యార్థులని డ్రగ్స్ కు, మద్యపానానికి ధూమపానానికి బెట్టింగులకు లగ్గరేల నుండి దూరంగా ఉంచాలంటే వారికి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేయాలి. వారిని పుస్తక పఠనం వైపు మళ్ళించాలి. నిర్బంధ విద్యను అమలు పరచడం ద్వారా, విద్యాలయాల్లో డ్రగ్స్ వినియోగం వల్ల వచ్చే నష్టాలను వివరించడానికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి. యువతకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇప్పించాలి. మాదక ద్రవ్యాల రవాణాపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలి.అటు ప్రభుత్వాలు, ఇటు ప్రజలు ఉమ్మడి కార్యాచరణ ద్వారానే వీటిని నియంత్రణ చేయవచ్చు.






# వీరభద్రాచారికి "వైద్య పండిత" బిరుదు ప్రధానం

**-పారంపర్య వైద్యంలో ఘనత సాధించిన ఖమ్మం వాసి**

**ఖమ్మం జూలై 6, ప్రభాత వార్త :**

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు రామదుగు వీరభద్రాచారి కి "వైద్య పండిత" బిరుదు లభించింది. తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవం, నిరంతర పారంపర్య ఆయుర్వేద వైద్య విజ్ఞాన సదస్సు జూలై 4,5,6 తేదీలలోయాదగిరి గుట్టలోని అఖిల భారత పద్మ శాలి అన్న సత్రంలో సంఘం అధ్యక్షులు దొంత యాత్రి మహర్షి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు, జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం కార్యవర్గ సభ్యులు తెలంగాణా పారంపర్య వైద్య మహా



సంఘం గౌరవ సలహాదారు వైద్య రామదుగు వీరభద్రాచారి గత 45 సంవత్సరాలనుండి పారంపర్య ఆయుర్వేద వైద్యునిగా అనుభవం సంపాదించుకుని వివిధ రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న రోగులకు వైద్య సేవలందిస్తున్నందుకు గాను గౌరవ పురస్కారం "వైద్య పండిత" బిరుదును పారంపర్య వైద్యమహా సంఘం తెలంగాణా అధ్యక్షులు దొంత యాత్రి మహా రుషి, ఆంధ్రప్రదేశ్ పారంపర్య వైద్య మహా సంఘం, గౌరవాధ్యక్షులు చంద్రశేఖర రాజు ,ప్రముఖ పారంపర్య వైద్యులు జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం ఉపాధ్యక్షులు ఎండి. జమాల్ ఖాన్ చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు. వీరభద్రాచారి ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ, జాతీయస్థాయిలోను అనేక పురస్కారాలను అందుకున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పారంపర్య వైద్య మహా సంఘం గౌరవాధ్యక్షులు చంద్రశేఖరరాజు, తెలంగాణా సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ పంతులు రఘుపతి, స్థానిక శాసన సభ్యులు బీర్ల అయిలయ్య , ఏపి, తెలంగాణా, కేరళ, కర్ణాటక, తమిళనాడు ఛత్తీస్ ఘడ్, జార్ఖండ్ తోపాటు పలు రాష్ట్రాలనుండి పారంపర్య వైద్యులు, వైద్య పండితులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సుకు హాజరయ్యారు. వీరభద్రాచారి కి "వైద్య పండిత బిరుదు" సాధించటం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. తను చేసిన కృషికి లభించిన గౌరవానికి వీరభద్రాచారి అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు.




## కరిగిరి శ్రీరంగనాథ క్షేత్రంలో అంగరంగ వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

**ఖమ్మం కల్చరల్ జూలై 6 ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలో రంగనాయకులగుట్టపై కొలువై ఉన్న కరిగిరి శ్రీరంగనాథ క్షేత్రంలో ఆదివారం తొలిఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు . తొలుత శ్రీ భూనీళాగోదాసమేత లక్ష్మీరంగనాథ స్వామి వారికి ప్రత్యేక అభిషేకమును ఆలయ అర్చకులు , బూరుగడ్డ వెంకటకృష్ణమాచార్యులు , వెంకట రంగనాథ్ , ఆచార్య సందీప్ లు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు . తొలి ఏకాదశిని శయన ఏకాదశి అని కూడా అంటారు . మన ఖమ్మం జిల్లాలో శయనమూర్తిగా వెలసిన ఏకైక క్షేత్రం కరిగిరి శ్రీరంగనాథ క్షేత్రం కావడంతో భక్తులు స్వామివారి దర్శనానికి పోటెత్తారు . అనంతరం సుదర్శనహోమం , మహా పూర్ణాహుతి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగినది . శ్రీరంగనాథ భక్త బృందం సభ్యులు మహిళా భక్తులు 11 సార్లు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు . ఈ కార్యక్రమంలో జూలకంటి సతీష్ కుమార్ , స్థానిక కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి ఉపేందర్ , జంగం రమేష్ దంపతులు , గన్నవరపు శ్రీనివాసరావు , కందిబండ నరసింహారావు , ఈడే శ్రీనివాస్ , వంగవీటి అశోక్ , గరిణే రవికుమార్ , బొల్లం యాకయ్య , స్థానిక భక్తులు , పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు .



# నాలుగు నెలలుగా వేతనాలు లేక పంచాయితీ సిబ్బంది వెతలు

**-భారంగా మారిన పంచాయితీ నిర్వహణ పనులు**

**కారేపల్లి జూలై 6 ప్రభాతవార్త**

సింగరేణి మండలంలో గ్రామ పంచాయతీలు రోజురోజుకూ ఆర్థిక భారంతో కూరుకుపోతున్నాయి. చేసిన పనులకు బిల్లులు మంజూరు కాక మాజీ సర్పంచ్లు, సంబంధిత కాంట్రాక్టర్లు అప్పుల పాలవగా మరోవైపు పంచాయతీల్లో పనిచేసే కార్మికులకు సిబ్బందికి కూడా వేతనాలు ఇవ్వలేని దుస్థితి ఎదురవుతోంది. పంచాయతీ అకౌం ట్లలో నిధులు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో పంచాయతీల నిర్వహణ ఇబ్బందిగా మారుతోంది. పంచాయతీలకు నిధులు రాకపోయినా విధులు



మాత్రం అధికంగా ఉన్నాయి ప్రతినిత్యం ప్రజలకు మంచినీటి సరఫరా పారిశుద్ధ్య పనులు రహదారులపై చెత్తాచెదారం తొలగింపు వంటివి సిబ్బంది నిర్వహించాల్సి ఉంటుంది నాలుగు నెలలుగా గ్రామ పంచాయతీ కార్మికులకు, సిబ్బందికి జీతాలు రాకపోవడం తో ఆందోళన బాట పడుతున్నారు. తమ జీతాలు వెంటనే చెల్లించాలంటూ ఇప్పటికే పలుచోట్ల కార్మికు లు ఆందోళనకు దిగారు ఇటీవల ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ని కలిసి వినతి పత్రాన్ని పంచాయతీ సిబ్బంది అందజేశారు వివరాల్లోకెళ్తే. సింగరేణి మండలం లో 41 గ్రామపంచాయతీల పరిధిలో పారిశుధ్య కార్మికులు, వాటర్మెన్, ఎలక్ట్రిషియన్, ట్రాక్టర్ డ్రైవర్, కారోబార్లతో కలిపి 120 మందికి పైగా మల్టీపర్పస్ సిబ్బంది పని చేస్తున్నారు. నెలకు రూ.8500 చొప్పున వీరికి వేతనాలు చెల్లిస్తున్నట్లు పంచాయతీ సిబ్బంది పేర్కొంటున్నారు గ్రామ పంచాయతీల కు జనాభా ప్రాతిపదికన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సంఘం నిధులు విడుదల చేస్తున్నాయి. ఒక్కొక్కరికి రూ. 166 చొప్పున ఆర్థిక సంఘం నిధులు కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉన్నా ప్రస్తుతం రూ.115 చొప్పున చెల్లిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా సమానంగా నిధులు విడుదల చేస్తోంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభు త్వం నుంచి విడుదల చేసే ఎస్ఎఫ్సీ నిధులు అదనంగా రావాల్సి ఉం ది. వీటితో పాటు గ్రామ పంచాయతీల్లో ఇంటిప న్ను, వృత్తిపన్ను, రిజిస్ట్రేషన్లు, వాహనాల పన్నుల వాటిలోకి కూడా వస్తాం ది. ప్రస్తుతం నిధులు సకాలంలో రాకపోవడంతో గ్రామపంచాయతీలో సిబ్బందికి వేతనాలు కూడా ఇవ్వని దుస్థితిలో ఉన్నాయి. నూతన ప్రభుత్వంలోనైనా సకాలంలో వేతనాలు అందుతాయని పంచాయతీ సిబ్బంది నిరీక్షిస్తున్నారు నూతన ప్రభుత్వంలోనైనా వేతనాల సమస్య తీరుతుందనుకుంటే ఎదురుచూడాల్సి న పరిస్థితి ఏర్పడిందని పలువురు సిబ్బంది తెలిపారు ప్రభుత్వం పంచాయతీల మనుగడ కోసం పెండింగ్ లో ఉన్న నిధులను విడుదల చేసి వేతనాల సమస్య తీర్చాలని ఆశిద్దాం



## ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసిన కొత్త లింగాల కోటమైసమ్మ ఆలయం ఈవో

**కామేపల్లి, జూలై 6 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం కొత్త లిం గాల కోట మైసమ్మ ఆలయం పున నిర్మాణ పనులు, పున ప్రతిష్ట కొరకు ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య ను మర్యాదపూర్వకంగా ఆదివారం దేవస్థానం అధికారు లు కలిశారు. దేవాలయ పున ర్నిర్మాణ పనులు, పున ప్రతిష్టపై చర్చించుటకు, అమ్మవారి పున ప్రతిష్ట తేదీలు నిర్ణయించుట కొరకు ఈనెల 11 ఉదయం 11 గంటలకు దేవాలయం వద్ద స మీక్ష సమావేశం ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో భక్తులు, దాత లు, గ్రామపెద్దలు, ప్రజలు, ప్రముఖులు విధిగా హాజరు కావాలని కోరారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో కార్య నిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య, అర్చకులు బాసుమం చి పుల్లయ్య శర్మ, కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, దాతలు వెంపటి వెంకటేశ్వర్లు దంపతు లు తదితరులు ఉన్నారు.

# సైలెన్స్ ఫర్ గాజా..కు సిపిఐ (ఎం) మద్దతు

**-ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా డిజిటల్ నిరసనలో భాగమవ్వండి**

**-ప్రజలకు పార్టీ పోలిట్‌బ్యూరో పిలుపు..**

**కొణిజర్ల జూలై 06 ప్రభాత వార్త:**

గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న సైలెన్స్ ఫర్ గాజా అనే పేరుతో డిజిటల్ నిరసనకు సిపిఎం పార్టీ పోలిట్‌బ్యూరో మద్దతు పలికింది. ప్రజలు ప్రతిరోజూ రాత్రి 9 గం.ల నుండి 9.30 గం.ల వరకు ఫోన్లను స్విచ్ ఆఫ్ చేయాలని ఆదివారం పిలుపునిచ్చింది. ఈ మేరకు పార్టీ పోలిట్‌బ్యూరో ఒక ప్రకటనను విడుదల చేసింది. ఇటీవల గాజాపై ఇజ్రాయిల్ దాడిలో వివిధ బహుళజాతి సంస్థలు, కంపెనీలు, ఎలా భాగస్వాములుగా ఉన్నాయో వివరిస్తున్నది. ఈ సంస్థల దుష్ట పాత్రను మనం బహిర్గతం చేయాలి. వాటిని ప్రజలకు జవాబుదారిగా ఉంచాలి. నిర్దేశిత సమయంలో ప్రతిరోజూ ఒక అరగంట పాటు మొబైల్ ఫోన్లను స్విచాఫ్ చేయటమనేది ఒక చిన్న చర్య అయినా ఇది నిఘా ఆధారిత వ్యాపార ధోరణులకు ఇజ్రాయిల్ దౌర్జన్యానికి వ్యతిరేకంగా ఉన్నతమైన ప్రతిఘటన. ఈ డిజిటల్ నిరసనలో దేశవ్యాప్తంగా ప్రజలందరూ చురుకుగా పాల్గొనాలి. నిరసన సమయంలో మొబైల్ ఫోన్లను స్విచాఫ్ చేయాలని, ఏ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల్లోనైనా పోస్టు చేయడం, పైక్ చేయడం, వ్యాఖ్యానించడం మానుకోవాలని వివరించింది. గాజా ప్రజల పక్షాన నిలబడటానికి, యుద్ధ నేరాలను ఖండించేందుకు ప్రతి ఒక్కరూ ఈ మౌన నిరసనలో భాగస్వాములు కావాలని సిపిఐ (ఎం) పిలుపునిచ్చింది.

## మణుగూరు ప్రభుత్వ ఐటీఐ విద్యార్థులకు ఎక్సలెంట్ అవార్డులు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06 :




మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో చదువుకొని సింగరేణి సంస్థలో ఉద్యోగాలు చేస్తున్న ఇద్దరు విద్యార్థులకు తెలంగాణ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో ఎక్సలెంట్ అవార్డులు అందజేశారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏర్పాటైనతర్వాత ప్రభుత్వ ఐటీఐలో చదువుకొని ఉన్నత ప్రభుత్వరంగ సంస్థలో ఉద్యోగం పొందిన విద్యార్థులను కార్మిక ఉపాధిశాఖా మంత్రి వివేక్‌వెంకటస్వామి ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ ఐటీఐల్లో చదువుకొని ఉన్నతస్థాయిలో ఉండటం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ అవార్డులు అందుకున్న ఎలక్ట్రీషియన్ ఎస్డీ సమీర్, జె.ద్వారకామయి లను ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి.రవిలు ప్రత్యేకంగా అభినందించారు.

## రోడ్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాయం భూమిపూజ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06 :



మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామపంచాయతీలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న రోడ్ల అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్నిగ్రామాల్లో అంతర్గతరోడ్లను అద్దంలా తయారుచేస్తానన్నారు. ప్రతిగ్రామంలో రోడ్లను సీసీరోడ్లుగా మారుస్తానని, అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి తీసుకువస్తానన్నారు. ఇప్పటికే ప్రతిగ్రామంలో డ్రైనేజీలు, సీసీరోడ్ల నిర్మాణాలకు ప్రతిపాధనలు రూపొందించి రాష్ట్రప్రభుత్వానికి అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏఈ ఐవీఎన్ ప్రసాద్, డీటీ రామారావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనం కోసం మనం ఆర్థిక సహాయం..

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06:

మణుగూరు మండల పరిధిలో ని చిక్కుడుగుంట గ్రామానికి చెందిన గుండారపు రాంబాబు, మీనాక్షి దంపతుల కుమారుడు నరసింహ కు గుండెకు రంధ్రం పడి అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆపరేషన్ వైద్య ఖర్చులకు మణుగూరు పట్టణానికి చెందిన "జనం కోసం మనం" స్వచ్ఛంద సంస్థ 15 వేల రూపాయలను సహాయంగా అందించారు ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు బండారు సురేష్, తంతరపల్లి శోభన్, కొండేరు మహేందర్, గుంటక శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## ఉచితంగా షుగర్‌వ్యాధి పరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06 :



మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా షుగర్, బీపీ నిర్ధారణ వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ మీరాహుస్సేన్, సెక్రెటరీ ఎం.శ్రీనివాస్, ట్రెజరర్ అడబాల నాగేశ్వరరావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, టెక్నీషియన్ రవి, క్లబ్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యనివారణ అస్తవ్యస్థంగా ఉంది

### - మణుగూరు మండల టీడీపీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06 :



మండలంలో పారిశుధ్య వ్యవస్థ నిర్వాహణ అస్తవ్యస్థంగా ఉందని మణుగూరు మండల టీడీపీ నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సీజనల్‌వ్యాధులపట్ల పారిశుధ్యనిర్వహణ పట్ల మండల అధికారులు దృష్టిపెట్టడంలేదన్నారు. అన్నిగ్రామాల్లో ఎక్కడిచెత్త అక్కడే నిల్వఉండి వర్షాలకు తడిసి కంపుకొడుతుందన్నారు. ప్రత్యేక అధికారులు కనీసం బ్లీచింగ్, ఫాగింగ్ వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు సీజనల్‌వ్యాధులపట్ల, పారిశుధ్యనిర్వహణ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పట్టణ అధ్యక్షులు ఎలమాటి పూర్ణచందర్‌రావు, సీనియర్ నేత మల్లీడిలోకేష్, యార్లగడ్డ రాజా, పాల్వాయి సుధాకర్, బచ్చల సుమేష్‌లు పాల్గొన్నారు.

## మేముసైతం మిత్రమండలి ఆర్థికసహాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06 :



మణుగూరు మండలం బ్రహ్మంగారిగుట్ట గ్రామానికి చెందిన రామంచి వెంకటమ్మ వైద్యఖర్చుల నిమిత్తం మేముసైతం మిత్రమండలి చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రూ.3వేలు ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రెటరీ మార్తి శ్రీనివాసరావు, కోశాధికారి రంగా శ్రీనివాసరావు, మంగి మల్లిఖార్జున్‌యాదవ్, ప్రదీప్, జగన్మోహన్, చిందుకూరి రామారావు, తమ్మిశెట్టి వాసు, అమూల్ శ్రీనివాస్, బొమ్మల వెంకటేశ్వర్లు, సారయ్య తదితరులు పాల్గొన్నారు.




## శ్రీవిజ్ఞాన్ విద్యార్థికి అభినందనలు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06 :



మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని శ్రీవిజ్ఞాన్ స్కూల్ విద్యార్థి మేడా ప్రసాద్ పదవతరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి మహబూబ్‌నగర్‌లోని ఐఐటీలో అడ్మిషన్ పొందిన సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఆదివారం ప్రత్యేకంగా అభినందించింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సప్పిడి సాంబశివరెడ్డి, ప్రిన్సిపాల్ రత్నకుమార్, దుర్గాదేవి, ధనలక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూజగ్జీవన్‌రామ్ వర్ధంతి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06 :



మణుగూరు మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయం నందు బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత బాబూజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పొడుతూరి కళ్యాణ్‌బాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉసికెల కొండయ్యమాదిగ, బొమ్మల వెంకటేశ్వర్లు మాదిగ, పొడుతూరి రవిమాదిగ, మందాకృష్ణమాదిగ, కాజీపేట కృష్ణమాదిగ, నాగరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల సంక్షేమం అభివృద్ధినే లక్ష్యం

### - సిఐ వెంకటేశ్వరరావు

పినపాక ప్రభాతవార్త, జూలై 6:

ఆదివాసిల అభివృద్ధే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర తెలిపారు. మండల పరిధిలోని పిట్టతోగు గుత్తికోయ గ్రామాన్ని సీఐ వెంకటేశ్వరరావు, ఉమేష్ చంద్ర నగర్ గ్రామాన్ని ఎస్సై సురేష్ ఆదివారం సందర్శించారు. వలస ఆదివాసీ ప్రజలు నివసిస్తున్న గ్రామలలో మలేరియా, డెంగీలాంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉండడంతో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. వలస ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధికి కోసం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆధ్వర్యంలో ఎప్పుడూ వారికి అండగా ఉంటామని అన్నారు. గ్రామంలో బడి ఈడు పిల్లలకు పలకలు నోటు పుస్తకాలు అందించారు. అనారోగ్య సమస్యలు ఉంటే పరీక్షల కోసం జానంపేట, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రలకు రావాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

### - 17 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లకు ప్రారంభోత్సవం

పినపాక ప్రభాతవార్త, జూలై 6:



నియోజకవర్గ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు ఆదివారం మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి, ఐలాపురం,ఏడూళ్ళ బయ్యారం గ్రామాల్లో అయన పర్యటించిన అయన 17 లక్షలు రూపాయలతో నూతనంగా నిర్మించిన సి సి రోడ్లను అదేవిదంగా చేగర్శల,దుగినేపల్లి, కిష్టాపురం, రెడ్డిగూడెం గ్రామాల్లో 65 లక్షలు వెచ్చించి నిర్మించిన సిసి రోడ్లకు అయన ప్రారంభోత్సవం చేశారు.ఐలాపురం గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు తమ గ్రామానికి అంగన్వాడీ కేంద్రాన్ని మంజూరు చేయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడి అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయిస్తానాని వారికీ హామీ ఇచ్చారు.మండలఅభివృద్ధికి కాంగ్రెస్ నాయకులు నిబద్దత తో పని చేయాలని, ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి సోదరుడు కంది పెద్ద వెంకట రెడ్డి ( 78 ) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మృతుని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులార్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ గోపాల కృష్ణ,ఎంపీడీఓ సునీల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గొడిశాల రామనాథం, నాయకులు ఉడుముల లక్ష్మిరెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, సూరెడ్డి తిరుపతి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు కొర్సా ఆనంద్,మాజీ సర్పంచులు తోలేం కళ్యాణి, కోర్స కృష్ణంరాజు, బండారు సాంబశివరావు, తోలేం అర్జున్, లింగయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బేకరీలపై పర్యవేక్షణ ఎక్కడ



- కాలం చెల్లిన తినుబండారాల అమ్మకాలు
- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- కన్నెత్తి చూడని ఫుడ్ సేఫ్టీ అధికారులు
- తనిఖీలు చేయకపోవడానికి మతలబు ఏంటో!
- బ్రెడ్ బన్ బూజు వ్యవహారంతో బట్టబయలు
- ఇకనైనా అధికారులు దృష్టి సారించేనా
- ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించేనా

ఇల్లందు టౌన్, జూలై 6, ప్రభాతవార్త: బేకరీలలోని తినుబండారాలు కొనుగోలు చేస్తే ప్రజల ప్రాణాలకు భరోసా ఉండే పరిస్థితి లేదు. ఒకవేళ పిల్లలో, పెద్ద వారో బేకరికి వెళ్లి తినుబండారాలు కొనుక్కొని ఇంటికి వెళ్ళిన కానీ వాటిని తినేటప్పుడు పరిశీలించి తినాల్సి వస్తుంది. తినుబండారాలు చూడకుండా తింటే ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి. ఇల్లందులోని కూరగాయల మార్కెట్ సమీపంలోని యూనియన్ బ్యాంక్ ప్రక్కన గల ఓ బేకరీలో వినియోగదారుడు కొనుగోలు చేసిన బ్రెడ్ బన్ బూజు పట్టడంతో ఈ వ్యవహారం బహిర్గతం అయ్యింది. గతంలో కూడా కొన్ని బేకరీలలో ఇలాంటి ఘటన అనేకం జరిగినప్పటికి సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం పలు అనుమానాలకు ఆజ్యం పోస్తుంది. ఒకవేళ బేకరీల వద్ద నుంచి ఏమైనా మామూళ్ళు వెళ్తున్నాయా అనే ఆరోపణలు లేకపోలేదు. సాధారణంగా ఏదైనా తినుబండారాలు తయారు చేసిన తరువాత కొన్ని రోజుల వ్యవధి పూర్తయితే వాటిని వినియోగదారులకు అమ్మవద్దని నిబంధనలు ఉన్నట్లు తెలుస్తుంది. కానీ వాటి నిర్వాహకులు కాలం చెల్లితే మనకేంటి కొనుగోలు చేసిన తినుబండారాలను కొనుగోలు చేసి తింటే ఒకే.. లేకపోతే వచ్చి అడిగితే చూడలేదని, మా వర్కర్స్ కు ఇక్కడ పెట్టవద్దని, తీసివేయమని చెప్పానని, ఇంకోసారి ఇలా జరగదని చెబుతూ వ్యాపారాలు చేస్తున్నట్లు పక్కా సమాచారం. ఇలా బేకరీలలో కాలం చెల్లిన తినుబండారాల అమ్మకాలు కొనసాగిస్తూ ప్రజల ప్రాణాలతో నిర్వాహకులు చెలగాటం ఆడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఇప్పటివరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇల్లందుకు వచ్చి బేకరీలు, హోటల్స్, రెస్టారెంట్స్ లను తనిఖీలు చేసిన దాఖాలాలు లేవనేది వాస్తవం. అసలు సంబంధిత శాఖ అధికారులు ఇల్లందు వైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక మతలబు ఏమిటో తెలియాల్సి ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఇల్లందు బేకరీలపై దృష్టి సారించి, ఆకస్మిక దాడులు నిర్వహించి, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఈనెల 13న యాదగిరి గుట్ట పుణ్యక్షేత్రదర్శినికి బస్ ఏర్పాటు

ఇల్లందుటౌన్, జూలై 6, ప్రభాతవార్త:



ఇల్లందు నుంచి యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి, స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దర్శనానికి ఈనెల 13న బస్సు ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రామ్ తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ డీలక్స్ బస్సు ఇల్లందు నుంచి మహబూబాబాద్, తొర్రూరు, జనగాం మీదుగా యాదగిరి గుట్టకు చేరుకొని దర్శనం అనంతరం స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దర్శనం పూర్తి అయ్యాక తిరిగి రాత్రి 10 గంటలకు ఇల్లందు చేరుకుంటారన్నారు. పెద్దలకు రూ. 840, పిల్లలకు చార్జి రూ. 440 ఛార్జి ఉంటుందన్నారు. గిబిళీళిగిదిటీగీ.వి ఆన్లైన్ రిజర్వేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9136446666, 9866159829, 9346728893 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

- ప్రతి ఒక్క హామీ అమలు చేస్తాం..
- కొండ్రు భద్రయ్య కుటుంబానికి భరోసా ఇచ్చిన మంత్రి పొంగులేటి



ఇల్లందు, జూలై 6, ప్రభాతవార్త: ప్రజల ఆశీర్వాదాలతో ఏర్పడిన ప్రభుత్వంలో సంక్షేమమే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని లేక్ పార్క్ వద్ద గల మంత్రి పొంగులేటి అభిమాని కొండ్రు భద్రయ్య ఇటీవల మృతిచెందగా వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అండగా ఉంటానని భద్రయ్య కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లతో ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తప్పనిసరిగా అమలు చేస్తామన్నారు. వచ్చే నెల నుంచి పింఛన్లు పెంచుతామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, మొదటి విడతలో మంజూరు కానీ అర్హులైన లబ్ధిదారులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని, రెండవ విడుదల తప్పనిసరిగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, మంత్రి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ యదళ్లపల్లి అనసూయ, నాయకులు దొడ్డ డానియల్, పులి సైదులు, మండల రాము, మడుగు సాంబమూర్తి, సూర్యం, చల్ల శ్రీను, జాఫర్, గండె సదానందం, కాకటి భార్గవ్, బండి ఆనంద్, డి. శివ, మెరుగు కార్తీక్, ప్రసన్న కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



ఇల్లందు అర్బన్, జూలై 6, ప్రభాతవార్త : కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వ తీరు నిరసిస్తూ ఈ నెల 9న తలపెట్టిన దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి ఇఫ్ట్ ఎన్డీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లందు ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇల్లందు ఏరియా కమిటీ సమావేశంలో సారంగపాణి ఎండి రాసిద్దిన్లు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చాక 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను కాల రాస్తుందని విమర్శించారు. కనీస వేతనం నెలకు 26వేలు ఇవ్వాలని, ప్రభుత్వరంగ పరిశ్రమల అమ్మకాలను ఆపాలని,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్,స్కీం వర్కర్లందర్నీ పర్మినెంట్ చేయాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమానవేతనం అమలు చేయాలని, అసంఘటితరంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత,పిఎఫ్, ఇఎస్ఐ,పెన్షన్ తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.జూలై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇఫ్టూయు ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి. మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు కొప్పుల శ్రీనివాస్,కొండపల్లి శ్రీనివాస్,రావూరి ఉపేందర్ రావు,రామిశెట్టి నరసింహారావు, పందిర్లపల్లి వీరన్న, డి.నూనెశ్వరరావు,ఆదెర్ల అంజయ్య,మోరె వెంకటేశ్వర్లు,పోషం బాబు,ఈసం అరుణ, బి.మురళి తదితరులు పాల్గొన్నారు.

## గని ప్రమాద అమరులకు శ్రద్ధాంజలి



ఇల్లందు అర్బన్, జూలై 6, ప్రభాతవార్త: సింగరేణి సంస్థ ఇల్లందు 24 ఏరియాలో మొహర్రం రోజున ఫ్లట్ ఇంక్లైన్ గని ప్రమాదంలో మరణించిన అధికారులు, ఉద్యోగులకు జియం వీసం కృష్ణయ్య, అధికారులు ఆదివారం శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ 1938వ సంవత్సరం ఇల్లందులో దాదాపు 37 మంది పురుషులు, 6 గురు మహిళా ఉద్యోగులు మొత్తం 43 మంది మృతి చెందారన్నారు. అందులో భాగంగా ప్రతి ఏటా వారి జ్ఞాపకార్థం మొహర్రం రోజున గని ప్రదేశంలో సంస్మరణ సభ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటిస్తామన్నారు. నాడు వారు వేసిన బాటలు నేటి భావితరానికి నాంది అయ్యాయని, 1886లో డా. విలియమ్స్ కింగ్ అనే భూగర్భ శాస్త్రవేత్త ఇల్లందు పరిసర ప్రాంతాల్లో బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని కనుగొనడం జరిగిందన్నారు. అప్పుడు ఉన్న బ్రిటీషర్స్ దక్కన్ కంపెనీ పేరా 1889లో ఇక్కడ బొగ్గు బావులు త్రవ్వడం ప్రారంభించి మొట్టమొదటిసారిగా సింగరేణిలో 59,671 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తూ 49 ఏళ్ళు పనిచేస్తూ ఉన్న క్రమంలో దురదృష్టవశాత్తు 1938 మార్చి 12న ఒక పెద్ద ప్రమాదం సంభవించిందని తెలిపారు. అనాడు ఈ బ్రిటిషర్స్ కింగ్ సీం ద్వారా చక్కటి నాణ్యమైన బొగ్గును తీస్తూ వస్తున్న సమయంలో ఒక ప్యానల్ ఫ్లట్ ఇంక్లైన్ కు దగ్గరగా 100 మీటర్ల లోతులో ఉన్న దానిని 1937లో ప్రారంభించి 9 నెలలుగా పనిచేస్తున్నారని తెలిపారు. ఆ సమయంలో ఈ సాండ్ స్టోవింగ్ లేటెస్ట్ టెక్నాలజీ లేక కేవలం కేవింగ్ మెథడ్ ద్వారా పనిచేయడం జరిగిందన్నారు. ఐసోలేషన్ గోడలు కట్టడం కొరకు అక్కడ ఉన్న షెల్ బొగ్గు పెల్లలతో గోడలు నిర్మించడం కొరకు పై నుండి బోర్వెల్ వేసి దాని ద్వారా మట్టి, నీరు పంపించి గోడలు నిర్మించే ప్రక్రియ జరుగుతున్న సమయంలో 1938 మార్చి 12న దాదాపు రాత్రి 11 గంటలకు ఈ ప్రదేశంలో ఉన్న గనుల మేనేజర్ ఆర్ఎల్ యాండ్రూస్ ఆధ్వర్యంలో పని జరుగుతున్న తరుణంలో అక్కడ ఒక పెద్ద బండ కూలి విషవాయువులతో పడిపోవడం జరిగిందన్నారు. అదే సమయంలో అక్కడ పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు వెంటనే వెలువడిన విషవాయువుని పీల్చడం ద్వారా ప్రాణాలు కోల్పోవడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో సింగరేణి వ్యాప్తంగా యాజమాన్యం మొహర్రం పండుగ రోజున సెలవు దినంగా, ఇల్లందు ఏరియాలో శుక్రవారం వారాంతపు సెలవు దినంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజియం (ఐడి) యం.గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం (పర్సనల్) అజ్మీరా తుకారాం, డిజియం (సివిల్) రవి కుమార్, డిజియం (వర్క్ షాప్) నాగరాజు నాయక్, అధికారులు రామదాస్, అంజి రెడ్డి, శివ కుమార్, ఎన్. సతీష్, అజయ్, ఇల్లందు అధికారుల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి దేవాలయంలో తొలి ఏకాదశి పూజలు

అశ్వారావుపేట రూరల్, జూలై 6 ప్రభాతవార్త:



మండల కేంద్రం అశ్వారావుపేటలో గల వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. మేళతాళాలతో డప్పువాయిద్యాలతో మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలతో ఊరేగింపు జరపడం జరిగింది. బోనాలు అమ్మవారికి సమర్పించి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు కుంకుమపూజలు చేసి, అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అదే విధంగా మండల పరిధిలోని వేదాంతపురం గ్రామశివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వనదుర్గాంబిక అమ్మవారికి గ్రామం నుండి మహిళలు బోనాలు తీసుకువెళ్ళి అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజులు చేశారు.

## తీరనున్న వరద ముంపు సమస్య

దమ్మపేట రూరల్, జూలై 6 ప్రభాతవార్త :



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చొరవతో దమ్మపేట మోడల్ కాలనీ, ప్రధాన రహదారి, పశువైద్యశాల ,గాయత్రీ నగర్ ముంపు సమస్య తీరానున్నది. గతంలో రహదారి వెడల్పులో భాగంగా గతంలో ఉన్నటువంటి వంతెన స్థానంలో వరలు ఏర్పాటు చేయడంతో వరదకు సరిపడా వరలు లేకపోవడంతో మోడల్ కాలనీ, గాయత్రి నగర్ ప్రధాన రహదారి వరద నీటితో ముంపునకు గురవుతుంది. ఈ సమస్యను గత ప్రభుత్వంలో అప్పటి పాలకులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కరించబడలేదు. గత నెలలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జారే ఆదినారాయణ కు ముంపు ప్రాంత ప్రజలు సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,జారే ఆదినారాయణ ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి ముంపుకు గురవుతున్న ప్రాంతంలో వెంటనే చర్యలు చే పట్టి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ముంపు ప్రాంతంలో కొత్తగా పైప్ లైన్లు ఏర్పాటు చేస్తుండడంతో ఈసారి ముంపు సమస్య తప్పుతుందని గాయత్రి నగర్ వాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు ,జారే ఆదినారాయణ కు ముంపు ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బస్టాండ్ కొరకు వంటా వార్పు

దమ్మపేట రూరల్, జూలై 6 ప్రభాతవార్త :

దమ్మపేట బస్టాండ్ లో పెట్రోల్ బంకు నిర్మాణానికి వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్ష గత ఏడు రోజులుగా కొనసాగుతుంది. దానిలో భాగంగా ఏడవ రోజు వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బస్టాండ్ సాధన కార్యాచరణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణం ఆపి బస్టాండ్ ను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని, వెంటనే ఆర్టీసీ యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని కోరారు. మండల కేంద్రంలో బస్టాండ్‌ను కాపాడుకోవడమే తమ లక్ష్యం అన్నారు.



## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పెంపుడు జీవాలకు టీకాలు

అశ్వారావుపేట రూరల్, జూలై 6 ప్రభాతవార్త:



ప్రపంచ జూనోసిస్‌డే సందర్భంగా లయన్స్ క్లబ్ అశ్వారావుపేట అధ్వర్యంలో ఆదివారం పెంపుడు కుక్కలకు టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సామాజిక పశువైద్య కేంద్రంలో నిర్వహించిన ఈ శిబిరంలో లయన్స్ క్లబ్ అశ్వారావుపేట ఆధ్వర్యంలో 50 కుక్కలకు రాబిస్ వ్యాధి నిరోధించడానికి గాను పశువైద్య సహాయ సంచాలకులు కె ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో కుక్కలకు టీకాలు వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూనోసిస్ వ్యాధి సోకడం ద్వారా జంతువులకు కలిగే నష్టాలను, మానవాళికి కలిగే ఆపదను వివరించారు. ఈ వ్యాక్సిన్ వేయటం వల్ల కుక్కలకు ఏ హానీ ఉండదని, టీకా వేసిన కుక్కలు మనిషిని కరిచినా ఎటువంటి నష్టం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు నరేంద్రకుమార్, సెక్రటరీ బి సూర్యరావు, ట్రెజరర్ బ్రహ్మారావు, యుఎస్ ప్రకాషరావు, మల్లికార్జునరావు, కె రమేష్, డి దుర్గారావు, పశు సంవర్ధక శాఖ ఎల్ఎస్ఎ బాబ్జికుమార్, కె దుర్గాభవాని, గోపాలమిత్ర నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఎకోపార్క్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, జూలై 6 ప్రభాతవార్త:



స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మండల కేంద్రం అశ్వారావుపేటలో పర్యటించి ఎకోపార్క్ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. ఆదివారం ఎమ్మెల్యే జారె పేటలో ప్రభుత్వ అనుమతులు పొందిన ఎకోపార్క్ నిర్మాణానికి మండల నాయకులతో కలసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. వర్షాకాలం నేపథ్యంలో చోటుచేసుకునే సీజనల్ వ్యాధులకు సంబంధించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అక్కడి వైద్యులచే అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు. తర్వాత కెమిలాయిడ్స్ గెస్ట్‌హౌస్ లో లయన్స్ క్లబ్ 40వ వార్షికోత్స వ వేడుకలు, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులకు అభినందనలు తెలుపుతూ సమాజంలో సేవా కార్యక్రమాలకు ప్రజాప్రతినిధుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ఆర్‌టిసి బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే జారె

**- ప్రభుత్వ పథకాలపై ఆరా తీసిన జారె**

దమ్మపేట, జూలై 6 ప్రభాతవార్త:



ఆదివారం ఆర్‌టిసి బస్సులో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రయాణించి మహిళ ప్రయాణీకులతో ఆత్మీయ పలకరింపులు నిర్వహించారు. దమ్మపేట మండల పరిధిలోని ముష్టిబండ గ్రామం నుంచి అశ్వారావుపేట వరకు ప్రజలతో కలిసి ఎమ్మెల్యే జారె ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ ప్రయాణంలో ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు వారికి ఎలా అందుతున్నాయో ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. ప్రజలు స్వేచ్ఛగా భయపడకుండా తమ సమస్యలు తెలిపేందుకు ప్రోత్సహించారు. ప్రభుత్వం అందించే ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, విద్య, ఆరోగ్య పథకాలు వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ సమస్యలను అర్థం చేసుకునేందుకు ఇలాంటి కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని వివరించారు.

## దమ్మపేటలో ఆషాడ మాస ప్రత్యేక పూజలు

**- అమ్మవార్లకు సారె సమర్పించిన భక్తులు**

**- భక్తులకు అన్నదానం**

దమ్మపేట జూలై 6 ప్రభాతవార్త:



మండల కేంద్రం దమ్మపేటలోని శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ఆలయంలో ఆషాడమాసం పర్వదినాలను పురస్కరించుకొని వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి, వాసవి మాతకు ఆషాడ మాస సారెను ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. ఈ నేపథ్యంలో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. కాగా అమ్మవార్లు శాకాంబరీ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు శ్రీ విజయ మహాగణపతి శ్రీమద్రి భక్తాంజనేయ స్వామి వారి ఆలయం నుండి కావిడితో మేళతాళాలతో ఊరేగింపుగా అయ్యప్ప స్వామి దేవాలయం వద్దకు విచ్చేశారు. అనంతరం ప్రత్యేక పూజలతో మహిళలు అమ్మవార్లకు చీర సారె సమర్పించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జున రావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, దారా ప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, ప్రదీప్, వినోద్, సాయిరాం, వెంకటేశ్వరరావు, మాదా లక్ష్మీనారాయణ, గంగిశెట్టి వెంకన్న, అఖిల్, పోసి, దారా తాతారావు, సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఉద్యోగుల పట్ల కేంద్రం నిర్లక్ష్యం

**- రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి తాళ్ళూరి వేణు**

తల్లాడ, జూలై 06, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరు మారాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి తాళ్ళూరి వేణు పిలుపునిచ్చారు. ఆదివారం ఏ. రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన జిపిఎఫ్, సరెండర్ లెవెల్, ఆర్థిక ప్రయోజనాలు ఇవ్వకుండా గత పదహారు నెలల నుండి ఇబ్బందులకు గురిచేస్తుందని, కొంత మంది పెన్షనర్స్ ప్రభుత్వ ప్రయోజనాలు అందక చనిపోయారని, రాష్ట్ర హైకోర్టు కూడా తొమ్మిది వారాల్లో పెన్షన్ చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చినా పట్టించుకునే పరిస్థితి లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వాపోయారు.

**- మండల అధ్యక్షుడిగా కె. రామకృష్ణారావు..**

తల్లాడ మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా కె. రామకృష్ణారావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిగా మండేపూడి లక్ష్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా దగ్గుల రఘుపతిరెడ్డి, కోశాధికారిగా భీరెడ్డి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఇందోజు బ్రహ్మయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పఠాన్ మదార్‌ఖాన్, ఎం. అనసూర్యమ్మ, షేక్ మున్నీ, మల్లీడి కోటేశ్వరరావు ఎన్నికయ్యారు.

# పుచ్చకాయల వీరభద్రం కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి, జూలై 6 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామానికి చెందిన టిపిసిసి మెంబర్,కామేపల్లి సొ సైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్,పుచ్చకా యల వీరనారాయణ యాదవ్ ల మాతృమూర్తి అచ్చమ్మ ఇటీ వల మృతి చెందారు.ఆదివా రం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి,ఖమ్మం ఎంపీ రామ స హాయం రఘురాం రెడ్డి,పొంగు లేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి,ఇ ల్లందు ఎమ్మెల్యే కోరం కనక య్య,డిసిసిబి డైరెక్టర్లు మేకల మల్లిబాబు యాదవ్,బొర్రా రాజశేఖర్ అచ్చమ్మ చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు.వా రి కుటుంబమును పరామర్శిం చి ప్రగాఢ సానుభూతిని తెలి యజేశారు.ప్రత్యక్ష దైవమైన జన్మనిచ్చిన తల్లి మరణం ప్రతి బిడ్డకు ఆశనిపాతం లాంటిద ని,అమ్మ మనకు పంచిన ప్రేమ ను గుర్తు చేసుకుంటూ జీవితం లో సాగిపోవాల్సిందిగా పొంగు లేటి సూచించారు.తదనంత రం కొత్త లింగాల సెంటర్ లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇట్ట శ్రీను శాలువా కప్పి బొకే ఇ చ్చి సత్కరించి తన అభిమా నాన్ని చాటుకున్నాడు.పొంగు లేటి రాక తెలిసిన అభిమాను లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివ చ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మ య్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి , బొడ్డు సునీత లక్ష్మీనారాయ ణ, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమ తరావు,మండల కాంగ్రెస్ ఉపా ధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మాజీ ఎంపీపీలు జర్పల లక్ష్మ ణ్ నాయక్,మాలోత్ సరిరాం నాయక్,మండల నాయకులు రాయల లక్ష్మయ్య,పుచ్చకా యల సత్యనారాయణ,నల్ల మోతు వెంకట నరసయ్య, మద్దిని నరసింహారావు,సత్తి వీరబాబు,నల్లమోతు రవి,అం గడాల నరేష్,భూక్యా నాగేంద్ర బాబు,గుగులోత్ రవి, అజ్మీర సుశీల బాయ్,గుగులోత్ చింటూ,దేవేండ్ల రామకృష్ణ, సుమన్, మోహన్,భానోత్ నరసింహ నాయక్, గండు సాగర్,మేకపోతుల మహేష్, తోటకూరి శివయ్య,శీలం వుల్ల య్య,చల్ల మల్లయ్య,అజ్మీర రాందాస్ నాయక్,కొర్ర రాము లు,బి.అనురాధ, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బలహీనపడ్డ అమెరికా ఆధిపత్యం

**- ఆధిపత్యం కోసమే సుంకాల యుద్ధం**

**- మతోన్మాద మత్తు ఎక్కిస్తున్న బిజెపి**

**- కాంగ్రెస్ ప్రభుత్వంపై సన్న గిల్లుతున్న ఆశలు**

కారేపల్లి జూలై 6 ప్రభాతవార్త :




ప్రపంచంలో అమెరికా ఆధిపత్యం బలహీన పడుతుందని దానిని పునరుద్ధరణ కోసమే ట్రంప్ సుంకాల యుద్ధం సాగిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. సింగరేణి మండలం గాంధీనగరంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులలో బొంతు రాంబాబు పాల్గొని మాట్లాడుతూ అమెరికా తన స్వప్రయోజనాల కోసం ప్రపంచ దేశాలను బెదిరిస్తూ వాణిజ్య ఒప్పందాలు చూసుకోవాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. అమెరికా తయారీ వస్తువుల దిగుమతులపై సుంకాలు తగ్గించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు దిగుతున్నారని తెలిపారు. అధికారం కోసం బిజెపి అడ్డ దారులు తొక్కుతుందని విమర్శించారు. ప్రజలను మత మత్తులో ఉంచి పాలన చేస్తుందని విమర్శించారు. మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా అంటూ నిరుద్యోగులను మోసగించిదన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు జరిగితే దేశానికి ఉరితాడు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యవసాయ రంగంపై కార్పొరేట్ సంస్థల కనబడుతుందని కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం సహకరిస్తుంది అని అన్నారు. కార్పొరేట్ సంస్థల అనుకూలంగా తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలపై రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో 13 నెలలు పోరాటం చేశారని తెలిపారు రైతు పోరాటానికి తలొగ్గిన మోడీ ఆ చట్టాలను రద్దు చేస్తామని మాట ఇచ్చి, వాటిని దొడ్డి దారిన అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై అన్ని వర్గాలు ఎన్నో ఆశలు పెట్టుకున్నాయని ప్రస్తుతం అవలంబిస్తున్న విధానాలతో ప్రజల ఆశలు సన్నగిల్లుతున్నాయని అన్నారు. రైతు రుణమాఫీ మధ్యలో నిలిపివేశారని, రబీ రైతు భరోసా 4 ఎకరాలకే పరిమితం చేశారని తెలిపారు. అధికారం వచ్చిన వెంటనే రైతు భరోసా పై రైతుల సహాయ తీసుకొని వాటిని కూడా అమలు చేయని పరిస్థితి ఉందన్నారు. వ్యవసాయ కూలీలకు కూలి భరోసా ఊసే ఎత్తడం లేదన్నారు. పథకాలు పెట్టడం కాదని, వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పథకాలు అమలు చేయని కారణంగానే అధికారంకు దూరమైందనే విషయం గుర్తెరగాలని హితవు పలికారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని వాటి అమలుకు సీపీఎం పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ తరగతులకు ప్రిన్సిపాల్ గా మండల కార్యదర్శి కే నరేంద్ర వ్యవహరించగా, కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, మండల నాయకులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, తలారి దేవ ప్రకాష్, పండగ కొండయ్య, బానోత్తు బన్సీలాల్, కేసగాని ఉపేందర్, గుగ్గిర వెంకటేశ్వర్లు, కరపటి సీతారాములు, ముండ్ల ఏకాంబరం, భూక్య లక్ష్మణ్, ఇస్మాయిల్, అజ్మీర శోభన్, కేసగాని రామ్మూర్తి, యనమగండ్ల రవి, కల్తీ రామచంద్రయ్య, షేక్ సిలార్ సాబ్, ఈసం వెంకటేశ్వర్లు, ధరావత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కారేపల్లిలో ఎమ్మెల్యే పర్యటన

కారేపల్లి జూలై 6 ప్రభాతవార్త :

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సోమవారం సింగరేణి మండలంలో పర్యటిస్తారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ తెలిపారు. ఆదివారం కారేపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ రేలకాయలపల్లి, జేత్రం తండాలలో ఉదయం ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు ఇటీవల భార్య చనిపోయిన మాజీ సర్పంచ్ సక్రామ్ కుటుంబాన్ని పరామర్శిస్తారని, అనంతరం కారేపల్లి జిన్నింగ్ మిల్లులో అన్ని ప్రభుత్వ శాఖల మండల అధికారులతో సమావేశం ఉంటుందని తెలిపారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ అన్ని గ్రామ శాఖల అధ్యక్షులతో, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు. కావున మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, అందరు సకాలంలో విచ్చేసి కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# వృద్ధాశ్రమంలో అన్నదానం

వైరా, జూలై 06, ప్రభాతవార్త:



వృద్ధులకు తోడ్పాటును అందిస్తున్నామని వాసవి క్లబ్ జిల్లా అధికారి పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. గొల్లపూడి వృద్ధాశ్రమం నందు క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు అధ్యక్షతన వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెనుగొండ ఉపేంద్రరావు మాట్లాడుతూ గుట్టబడి పాఠశాల నందు ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న యాస కృష్ణకుమారి తండ్రి లక్ష్మీనరసయ్య ఐదో వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమని ఆయన అనానరరు. ఈ కార్యక్రమంలో మైలవరపు శ్రీనివాసరావు, గుండెల శరత్, తాడికొండ రాము, యాస కృష్ణకుమారి, కొణతం రాజారావు, బండారు కృష్ణారావు, మొరిమెట్టి జనార్ధన్, శ్రీను, నరేష్, సైదమ్మ, ఆశ్రమ నిర్వాహకులు నర్సింహారావు, కవిత తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్ర అజరామరం

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు**



తల్లాడ, జూలై 06, ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్ర అజరామరం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు అన్నారు. సిపిఐ మండల మహాసభ మండల కేంద్రమైన తల్లాడలో ఆదివారం పోటు ప్రసాద్ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో సీనియర్ నాయకులు నల్లమోతు నరసింహారావు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగు నరసింహారావు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి కావస్తున్న సమయంలో పార్టీ విజయాలను నెమర వేస్తూ భవిష్యత్‌కి బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, దండు ఆదినారాయణ, జాగర్ల మూడి రంజిత్ కుమార్, రావి శివరామకృష్ణ, మద్దోజు శ్రావణ్‌కుమార్, ఏఐటియూసి జిల్లా సహాయక కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, నల్లమోతు నరసింహారావు, ఓర్సు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిని కలిసిన అనిల్ చౌదరి



తల్లాడ, జూలై 06, ప్రభాతవార్త:

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్లపల్లి వెంకటస్వామిని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు అడపా అనిల్ చౌదరి హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో కలిసి సన్మానించారు. ఖమ్మం జిల్లాలో ఎన్ఎస్‌యూఐ పటిష్టపరచడం కోసం సమావేశం ఏర్పాటు చేయాలని కోరగా త్వరలోనే సమావేశం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట వరికొల్లి వంశీ పాల్గొన్నారు.




## రైతుల అవసరాలకు తగ్గట్టు యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి

**- మండల వ్యవసాయ అధికారి ఏవిఎస్ ప్రసాద రాజు**

**పెనుబల్లి, జూలై 06, (ప్రభాతవార్త):**

పెనుబల్లి మండలంలో వానాకాలం జూన్ మాసంలో యూరియా ఎరువుల అమ్మకాలు 2023 సంవత్సరంలో 67.455 మెట్రిక్ టన్నులు, 2024 సంవత్సరంలో 162.405 మెట్రిక్ టన్నులు, జూన్ 2025 సంవత్సరంలో 172.845 టన్నుల యూరియా అమ్మకం జరిపినట్లు పెనుబల్లి మండల వ్యవసాయ అధికారి ఏవిఎస్ ప్రసాద రాజు తెలిపారు. ప్రాథమి వ్యవసాయ సహకార సంఘం, పెనుబల్లి, కారాయిగూడెం ద్వారా 90.63 టన్నులు ప్రైవేట్ వ్యాపారులు ద్వారా 82.215 టన్నుల యూరియా సరఫరా చేయబడిందని తెలిపారు. యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల కొరత లేదని, రైతులు ఆందోళన చెందనవసరం లేదన్నారు. నెలవారీగా యూరియా అందుబాటులో ఉంచటానికి వ్యవసాయ శాఖ కృషిచేస్తుందన్నారు. పంట కాలం మొత్తం యూరియాను ఒకే నెలలో కావాలని రైతులు ఆందోళన చెందడం వలన ఇబ్బంది తలెత్తుతుందన్నారు. కావాల్సినంత మేరకు యూరియా తెప్పించుటకు ఎప్పటికప్పుడు జిల్లా వ్యవసాయం సహకారం సంఘానికి తెప్పించడం జరుగుతుందన్నారు. రైతులు సంయమనం పాటించాలని ఏఓ కోరారు. దయచేసి రైతులు ఆందోళన చెందవద్దన్నారు. కావాల్సిన ఎరువులు సకాలంలో తెప్పించగలమని ఏఓ తెలిపారు.

## సత్తుపల్లి లోప్రొఫెసర్ జయశంకర్, శ్రీకాంతాచారి విగ్రహాల ఏర్పాటుకు నిర్ణయం...

**- బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్**

**సత్తుపల్లి జూలై 6 (ప్రభాతవార్త) :**



నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహాలు ఏర్పాటు చేయుటకు వివిధవర్గాలకు చెందినవారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆదివారం సత్తుపల్లి కేంద్రంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో వివిధ సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అని సంఘాలు సమిష్టిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణం లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి లా విగ్రహాలను ఏర్పాటు చేయుటకు నిర్ణయం తీసుకోవడం జరిగింది అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక కులానికో ఒక మతానిక సంబంధించిన వారు కాదని తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో వారి చరిత్ర లిఖించబడుతుంది అని ఆ మహనీయులు యొక్క విగ్రహావిష్కరణను అన్ని వర్గాల ప్రజలను సమీకరించి ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించబోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసూదన్ రాజు,లైబ్రేరియన్ రామకృష్ణ, తూముల నాగచారి, వెలిశాల నాగేంద్ర చారి,బాణాల సత్యనారాయణ, డి ఎన్ వి చారి, మల్లెల శ్రీనివాసరావు,మరీదు ప్రసాద్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సత్తుపల్లిలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం...

**- హాజరు కానున్న డాక్టర్ మట్టా, డిసిసి అధ్యక్షులు**

**సత్తుపల్లి జూలై 6 (ప్రభాతవార్త) :**



రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల, సమావేశాన్ని సోమవారం సాయంత్రం వేంసూర్ రోడ్డు లో గల రాణి ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశానికి సత్తుపల్లి మండలం, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు అభిమానులు అనుబంధ సంఘాలు పాల్గొనాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,లు పాల్గొంటారని ఈ సమావేశానికి సకాలంలో కార్యకర్తలు నాయకులు హాజరు కావాలని పార్టీ ప్రతినిధులు పిలుపునిచ్చారు.

## మొక్కలు నాటిన కూర...

**లక్ష్మీదేవిపల్లి, జూలై 6 (ప్రభాతవార్త):**



కూర బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిరంతర నిరంతర మొక్కలు నాటే కార్యక్రమం లో భాగంగా బస్టాండ్ పరిసరాలలో మొక్కలు నాటడం జరిగింది అనంతరం కూర శ్రీధర్ మాట్లాడుతూ వాళ్లకి మానవాళికి గాలి ఎంత అవసరమో మనకి కరోనా టైం లో అందరికీ తెలిసింది గాలి విలువ ఎంత ఖరీదు అనేది ఒకసారి ఆలోచన చేయండి కాబట్టి ప్రతి ఒక్కరూ రెండేసి మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని ఈ మహా యజ్ఞంలో అందరూ పాలుపంచుకొని భద్రాచలం జిల్లాగా ఎటు చూసినా పచ్చని చెట్లతో చల్లటి గాలితో ఉష్ణోగ్రత తగ్గాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో డైమండ్ రావు, పెండ్యాల రోజా, మనోహర్, తరుణ్, రేపాక మనోహర్,వేమిశెట్టి శ్రీనివాస్, సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి మహారాజ్ సేవా సంఘం ఔదర్యం...

**- శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో మెగా క్యాంప్ ఏర్పాటు...**

**- ప్రారంభించిన జిల్లా జడ్జి వసంత్ పాటిల్**

**పాల్వంచ టౌన్, జూలై 6 (ప్రభాతవార్త):**



నిరుపేదల కోసమే ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాధ్యులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కూలీ లైన్ పోషమ్మ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్నిజిల్లా జడ్జి వసంత్ పాటిల్ ప్రారంభించగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యి కంటి లోపాలను పరీక్షించుకున్నారు.. దాదాపు 378 మంది ప్రజలు వీళ చూపించుకోగా అందులో 52 మంది ప్రజలు కంటి ఆపరేషన్ కు ఎంపిక అయ్యారు.. వారికి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాదులోని శంకర కంటి హాస్పటల్ కు పంపడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘ నిర్వాహకులను కొనియాడుతూ నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతు నిరుపేదలకు ఇలాంటి క్యాంపుల ద్వారా ఉచిత వైద్యం అందించడం తమ బాధ్యత అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవ సంఘం రేఖ రాజశేఖర్, పెద్దిరెడ్డి గోపి,గునిగంటి చందర్, నమ్మి జగదీష్,ఏమునూరి శివ,సుంకు కనకరాజు, తెలంగాణ సురేష్, అత్తులూరి అరుణ్, వనమాల సుదర్శన్, నారాయణ సింగ్ ఠాకూర్ , దామర్ల కరుణాకర్, ఈర్ల శ్యామ్, కుసుమ నవీన్, కపిల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మట్టా దయానంద్

**కల్లూరు, జూలై 06, (ప్రభాతవార్త):**



రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆదివారం కల్లూరు మండలంలో పర్యటించి పలువురిని పరామర్శించారు. ఇటీవల మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవరపల్లి మంగపతిని, లింగాల గ్రామంలో దేవరపల్లి శ్రీను అమ్మ భారతిని, దేవరపల్లి పరమేశ్వర్‌ని, ఏపూరి మంజూరయ్యని, బీరవెల్లి ప్రభాకర్‌ని, కొర్లగూడెంలో బీరెల్లి లక్ష్మారెడ్డి తదితరులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని పలు ఆరోగ్య సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సిడిసి చైర్మన్ కాష్టాల నరేంద్ర, కల్లూరు మండల, పట్టణ, లింగాల, కొర్లగూడెం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గీతా మందిరంలో ప్రత్యేక పూజలు

**సత్తుపల్లి జూలై 6 (ప్రభాతవార్త) :**



సత్తుపల్లి పట్టణంలో వేంచేసి అన్న శ్రీ గీతా మందిరంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ట్రస్ట్ కమిటీ అధ్యక్షులు కొత్తూరు రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వారి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకం అర్చక స్వామివారు నిర్వహించారు. తదుపరి భక్తబృందం చే భగవద్గీత పారాయణ,విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ మరియు ఇతర దేవతా స్తోత్రాలు పారాయణ చేయడం జరిగింది. అలాగే అర్చక స్వామి వారు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ కమిటీ అధ్యక్షులు కొత్తూరు రాజేశ్వరరావు, కమిటీ సభ్యులు వనమా గురునాధం, బాలాజీ రావు శ్రీనివాసరావు,వెంకట్,శారద, పుష్పావతి కోటేశ్వరి,సంధ్య, ఝాన్సీ,మోహిని, పద్మిని, లక్ష్మి, జయశ్రీ, నిర్మల, రత్నకుమారి తదితర భక్తులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి..

**సత్తుపల్లి జూలై 6 (ప్రభాతవార్త):**



భారత దేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు హాజరై ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని బాబు జగజ్జీవన్ రావు విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ పూలమాలవేసి ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసిచైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఇమ్మినేని ప్రసాద్ రావు, ఉడతనేని అప్పారావు, నరుకుల్లా అప్పారావు, పింగళి శామ్యూల్, ఎండి కమల్ భాష కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపికి తగిన బుద్ధి చెప్పాలి

- హిందుత్వ మతోన్మాదాన్ని తిప్పి కొట్టడమే కమ్యూనిస్టుల కర్తవ్యం
- సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు
- ప్రపంచ వ్యాప్తంగా సోషలిజం పట్ల పెరుగుతున్న ఆదరణ
- భవిష్యత్తు కమ్యూనిస్టులదే సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు వెల్లడి

నేలకొండపల్లి, జూలై 6 ప్రభాతవార్త :




దేశంలో చరిత్రను వక్రీకరిస్తూ మతోన్మాద భావజాలాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దేందుకు బిజెపి దాని అనుబంధ ఆర్ఎస్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను, కుట్రలను తిప్పికొట్టేందుకు పార్టీ కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవనం నందు రెండు రోజుల పాటు జరగనున్న సిపిఎం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఎం పార్టీ పతాకాన్ని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం కట్టేకోల వెంకటేశ్వర్లు ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన పార్టీ రాజకీయ శిక్షణ తరగతిలో ఖిమతం, మతోన్మాదంఖి అనే అంశంపై పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశంలో విభిన్న సంస్కృతులు, సాంప్రదాయాలు, కులాలు, మతాలు, జాతులుగా ఉన్న ప్రజల మధ్య కులం, మతం పేరుతో ఘర్షణలు సృష్టిస్తూ బిజెపి దాని అనుబంధ ఆర్ఎస్ఎస్ మతోన్మాద చర్యలకు పూనుకుంటుందని ఆయన విమర్శించారు. రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యవస్థలో నిత్యం హిందుత్వ భావజాలాన్ని ప్రజలపై




బలవంతంగా ప్రేరేపిస్తూ రాజకీయ పబ్బం గడుపుతుందన్నారు. ప్రజలు శాస్త్రీయంగా అభివృద్ధి సాధించకుండా రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలకు పాతరేసేలా ప్రాచీన మనుధర్మ శాస్త్రాలు, జ్యోతిష్య శాస్త్రాల వైపు దృష్టిని ఆకర్షించేలా చేస్తుందన్నారు. తద్వారా భారత దేశాన్ని హిందూ దేశంగా మార్చేందుకు కుట్ర చేస్తుందన్నారు. గ్రామాలలో పార్టీ కార్యకర్తలు, రాజకీయ సైదాంతిక నైపుణ్యాలను పెంపొందించుకొని ప్రజలను చైతన్యవంతం చేస్తూ బిజెపి మతోన్మాద రాజకీయాలను తిప్పి కొట్టాలన్నారు. అనంతరం మధ్యాహ్నం రాజకీయ తీర్మానం అనే అంశంపై సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదులకు సోషలిస్టు దేశాలకు మధ్య వైరుధ్యం కొనసాగుతుందన్నారు. అమెరికా తన ఆధిపత్యాన్ని నిలుపుకునేందుకు అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాల మధ్య వాణిజ్య యుద్ధాలను ప్రేరేపిస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గత కొంతకాలంగా ట్రంప్ అనుసరిస్తున్న విధానాల మూలంగా అమెరికాలో ఆర్థిక సంక్షోభం నెలకొందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు దేశాలలో స్థిరమైన ఆర్థిక అభివృద్ధి కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం చైనా ప్రపంచవ్యాప్తంగా అమెరికాకు దీటుగా అన్ని రంగాలలో రాణిస్తూ ముందు వరుసలో కొనసాగుతూ ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వామపక్షాల అవసరం మరింత పెరుగుతుందన్నారు. ఆర్థిక అసమానతలు పోవాలంటే, ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే వామపక్ష ఉద్యమాలే కీలకమన్నారు. అందుకు ప్రజా ఉద్యమాలు మరింత పెరగాలన్నారు. దేశంలో భవిష్యత్తు కమ్యూనిస్టులదేనని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ దిశగా పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యల పట్ల నిత్యం స్పందిస్తూ పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేలా ప్రజా ఉద్యమాలను నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, బెల్లం లక్ష్మి, డేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, దుగ్గి నరసింహారావు, కూరపాటి ప్రసాద్, శీలం అప్పారావు, బొడ్డు మధు, బలుసు ప్రమీల, భూక్య కృష్ణ, ఆలగడప అంజయ్య, సిరికొండ ఉమామహేశ్వరి, మందడి కోదండ రామారావు, కోటేశ్వరి, పెదపాక మల్లేశ్వరరావు, కేవీ చారి, దండా సైదారావు, మీగడ లింగరాజు, గురజాల వెంకటేశ్వర్లు, ఆలకుంట్ల సీతారాములు, సామల మల్లికార్జునరావు, మైకు బాబు, ప్రజానాట్య మండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.




## సుబ్లేడు గ్రామంలో తాగుబోతుల దౌర్జన్యం.!!

- యజమాని సొంత భూమిలో మద్యం సేవిస్తూ యజమానే బెదిరిస్తున్న వైనం.!!
- ఎక్కువ మాట్లాడితే చంపుతానని బెదిరింపులు...
- స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపినభూమి యజమాని

తిరుమలాయపాలెం, జూలై 06(ప్రభాతవార్త):



తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామానికి చెందిన మెట్టు శ్రీను అనే ఓ యువ రైతు తన వ్యవసాయ భూమిలో, దావ శ్రీనివాస్, దావ నవీన్, బోద అశోక, బోడ.దేవేందర్ అనే ముగ్గురు తాగుబోతులు ఆదివారం మద్యం సేవిస్తూన్న తరుణంలో యజమాని శ్రీను తన భూమి వద్దకు వెళ్ళగా, తన భూమిలో వాళ్ళు తాగిన సీసాలు పగలగొడుతూ చిందరమందరలుగా చేస్తున్నడంతో సీసాలను ఎందుకు పగలగొడుతున్నారని అడగగా, మా ఇష్టం ఏం చేసుకుంటావో చేసుకో అని, ఎక్కువ మాట్లాడితే చంపుతామని బెదిరించారని, భూమి యజమాని శీను తెలిపారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు శ్రీను తెలిపారు. గతంలో దళితులపై దౌర్జన్యానికి పాల్పడినందుకు వీరిపై అట్రాసిటీ కేసులు కూడా నమోదైనట్టు శీను తెలిపారు.

# తక్షణమే ఈ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి..!

- ఎంఈఓ శ్రీనివాసరావు
- ఇంటిలో పాఠశాలను ఎలా నిర్వహిస్తారు.?
- "వార్త ఎఫెక్ట్".. స్పందించిన ఎం.ఈ.ఓ
- 'బచ్చోడు గ్రామంలో అనుమతి లేని ప్రవేటు పాఠశాల " అనే శీర్షిక కథనం "వార్త" తెలుగు దిన పత్రికలో ప్రచురించగా.. అధికారులు స్పందించారు.
- ప్రైవేట్ పాఠశాలను నిలిపివేయాలని డీ.ఈ.ఓ కు నివేదికను పంపిన ఎం.ఈ.ఓ.!

తిరుమలాయపాలెం, జూలై 06(ప్రభాతవార్త):

బచ్చోడు గ్రామంలో శ్రీ చైతన్య పాఠశాలను ప్రభుత్వ అనుమతితో నడిపిస్తున్నామని చెప్పి, కనీస వసతులు లేకుండా ప్రభుత్వ అధికారులకు తప్పుడు ధ్రువ పత్రాలు చూపించి అక్రమ మార్గంలో అర్హత పొంది పాఠశాల ప్రారంభించి అక్రమ మార్గంలో సొమ్ము చేసుకుంటున్న పాఠశాలపై వార్త పత్రిక నిఘా పెట్టింది "బచ్చోడు గ్రామంలో అనుమతి లేని ప్రైవేటు



పాఠశాల" అనే శీర్షిక కథనం "వార్త" తెలుగు దిన పత్రికలో ప్రచురించగా.. అధికారులు స్పందించారు. శుక్రవారం ఎం.ఈ.ఓ శ్రీనివాసరావు పాఠశాలలో తనిఖీలు నిర్వహించగా, పాఠశాలలో పురాతనపు త్రాగునీటి భావి ఉందని, పాఠశాల ఆవరణంలో పశువులు మేసే గడ్డివాము ఉండడాన్ని ఆయన ఖండించారు. ఇంటిలో పాఠశాలను ఎలా నిర్వహిస్తారని, ఇతరుల ఆస్తులను మీ ఆస్తులుగా చెప్పి అర్హత పొందడం చట్టరీత్యా నేరమని తెలిపారు. విద్యార్థులకు ఆడుకునే ఆటస్థలం లేకుండా అర్హత ఎలా తీసుకున్నామని ప్రశ్నించారు. ముఖ్యంగా అర్హతలేని వారితో విద్యాబోధన ఎలా నేర్పిస్తున్నారని, శిధిల వ్యవస్థలో ఉన్న ఇంటిని పాఠశాలగా ఎలా మార్చారని ఆయన మండిపడ్డారు. కనీసం విద్యార్థులకు మరుగుదొడ్లు కూడా లేకుండా పాఠశాలను ఎలా నడుపుతున్నారని యజమానిని ప్రశ్నించారు. అసౌకర్యాలు కలిగి ఉన్న ఈ పాఠశాల అర్హతను తక్షణమే రద్దు చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు నివేదికను పంపిస్తున్నట్టు ఆయన తెలిపారు.

## దేశ సమగ్రత, సమైక్యతే శ్యాం ప్రసాద్ ముఖర్జీ ధ్యేయం

- బిజెవైఎం జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్ గౌడ్

నేలకొండపల్లి, జూలై 6 ప్రభాతవార్త :




దేశ సమగ్రత, సమైక్యతే శ్యాం ప్రసాద్ ముఖర్జీ ధ్యేయం అని బి జె వై ఎం జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్ గౌడ్ వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటం కు ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లాకార్యవర్గ సభ్యులు మన్నే కృష్ణారావు , బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్ .షరీఫుద్దీన్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ, ఉపాధ్యక్షులు కొండా హర్ష వర్ధన్, మహిళ మోర్చా మండలం అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ, కిసాన్ మోర్చా కన్వీనర్ కళ్యాణం నాగేశ్వరావు, నేలకొండపల్లి పట్టణ కన్వీనర్ ఎలిగేటి నర్సిహారావు, మండలం బిజెపి నాయకులు పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, గుండెపోగు క్రాంతి, గెల్లా నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా పడ్డా ఐటిడిఏ గిరిజన ప్రజావాణి దర్బార్

అశ్వారావుపేట రూరల్, జ్యూలై 6 ప్రభాతవార్త:

అశ్వరావుపేట మండలపరిషత్ కార్యాలయంలో నేడు అనగా సోమవారం జరగాల్సిన గిరిజన ప్రజావాణి (దర్బార్) అనివార్య కారణాల వలన వాయిదా వేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మరల ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామని అందుకు ఆదివాసి గిరిజనులు ఎవరు అశ్వరావుపేట ఎంపీడీవో కార్యాలయానికి దరఖాస్తులు ఇవ్వడానికి వెళ్లకూడదని, భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో జరిగే గిరిజన దర్బార్ యధా విధిగా కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# ప్రజలకు అండగా ప్రజాపాలన ప్రభుత్వం

**-దోపిడికి గురైన తెలంగాణ పునర్నిర్మాణం**
**-దోచుకున్నవారు ఎంతటి వారైనా వదిలిపెట్టం**
**-రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**





**కామేపల్లి,జూలై 6 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కష్టసుఖాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పాలు పంచుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామంలో సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం నివాస గృహంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గడిచిన పదేళ్ల లో తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పాలకులు దోపిడికి గురి చేశారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పునర్ నిర్మిస్తుందని తెలిపారు. రాష్ట్రాన్ని దోచుకు తిన్న వారు ఎవర్ని వదిలిపెట్టే ది లేదని స్పష్టం చేశారు. రా ష్ట్రంలో లక్షలాది మంది ప్రజల కు కనీసం తిండి, గూడు లాంటి కనీస సౌకర్యాలు కల్పించటం కాంగ్రెస్ ప్రభుత్వం ముందున్న లక్ష్య మని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమ లు చేస్తామని తెలిపారు. రా ష్ట్రంలో దశలవారీగా పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతుల అవసరాలను తీరుస్తామని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, ఇల్లందు ఎమ్మె ల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్లు మేకల మల్లిబాబు యాదవ్, బొర్ర రాజశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు గింజల నరసింహారెడ్డి, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మం డల కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దినేని నరసింహారావు, మా జీ ఎంపీటీసీ సభ్యులు నల్లమో తు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగ న్నాథరెడ్డి, బొడ్డు లక్ష్మీనారాయ ణ, బానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మాజీ ఎంపీపి సరిరాం నాయక్, తోటకూరి శివయ్య, ధనియా కుల హనుమంతరావు, నల్లమోతు వెంకట నరసయ్య, చల్ల మల్లయ్య, భాగవత్ నాగరాజు, భూక్య నాగేంద్రబా బు నాయక్, మేకల మల్లికార్జు న్ తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్ కుటుంబ సభ్యులను పరామర్శ

**-మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి**

**పాల్వంచ టౌన్ , జులై 6 ప్రభాతవార్త:**
ఇటీవల మరణించిన పాల్వంచ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్ రావు కుటుంబ సభ్యులను రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి లు పరామర్శించారు. ఆదివారం గట్టాయిగూడెం లోని మనోహర్ నివాసంలో చిత్రపటానికి పొంగులేటి, రఘురాం రెడ్డి లు నివాళులర్పించారు. ఆయన సతీమణి జయలక్ష్మి ,కుమారుడు పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ డి సి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, పిసిసి కార్యదర్శి నాగ సీతారాములు, డిసిసిబి డైరెక్టర్ బొర్రా రాజశేఖర్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, తూము చౌదరి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, వై వెంకటేశ్వర్లు, పులి సత్యనారాయణ, కాపర్తి వెంకటాచారి, శీరీ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, కాపా శ్రీను, చింతా నాగరాజు, వాసుమల్ల సుందర్ రావు, డాక్టర్ పృధ్వి, జగన్నాథం అజిత్, రమేష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

**-నిరుపేదలకు రూ.22 వేల 500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**
**-మహిళలకు 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు**
**-రూ.8 వేల కోట్లతో యువ వికాసం పథకం అమలు**
**-డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**
**-ముదిగొండ మండలంలో రోడ్డు అభివృద్ధి, లైబ్రరీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం**



**ముదిగొండ ప్రభాతవార్త, జూలై 06:**
నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం ముదిగొండ మండలంలో పర్యటించారు. పెదమండవ గ్రామంలో 11 కోట్లతో చేపట్టిన పెదమండవ నుండి వల్లభి ఆర్ అండ్ బి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బాణాపురం గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న లైబ్రరీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం వనంవారి కిష్టాపురం లోని ఎస్.వి. కన్వెన్షన్ హాల్ లో 541 మంది ముదిగొండ మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కో నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లను 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల పాటు పాలన చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు అందించడంలో వైఫల్యం చెందారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం నుంచి ఆదిలాబాద్ కు పాదయాత్ర నిర్వహించిన సమయంలో పేదలకు ఇచ్చిన మాట నేడు నెరవేరుస్తున్నామని అన్నారు. నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. గౌరవప్రదంగా గడిపేందుకు సొంతింటి అవసరం చాలా ఉందని అన్నారు. తొలి ఏకాదశి వంటి పండుగ రోజు నాడు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి రూపాయి ఆదా చేస్తూ పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుదారు కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, అనారోగ్యంతో బాధపడే పేదల కోసం ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు చేశామని అన్నారు. 10 సంవత్సరాల పాటు గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించలేదని, ప్రజా ప్రభుత్వం సంవత్సరానికి 20 వేల కోట్ల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, 5 సంవత్సరాల పాటు మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయనున్నట్లు అన్నారు. మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికి ప్రయాణం చేసినా ఉచితంగా వెళ్ళే విధంగా ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. పిల్లలకు ఆంగ్ల బోధన విధానంలో విద్య అందించేందుకు యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ గృహాలకు సరఫరా చేస్తున్నామని అన్నారు. 21 వేల కోట్ల రూపాయలతో రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. రైతుకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి 12 వే ల రూపాయల రైతు భరోసా అమలు చేస్తున్నామని మొదటి విడత 9 రోజులలో 9 వేల కోట్లు చెల్లించామని, ఇప్పటివరకు మొత్తం 17 వేల 500 కోట్ల రూపాయలు అందించామని అన్నారు. భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీల పెంపు, 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, రాజీవ్ యువ వికాసం క్రింద 8 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గిరిజనులకు ఇందిరా గిరి జల వికాసం పథకం క్రింద పోడు భూముల అభివృద్ధి, సోలార్ విద్యుత్ పానెల్స్ ఏర్పాటు చేశామని అన్నారు. రెప్ప పాటు కూడా కరెంటు పోకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు ఇప్పటి వరకు 17 వేల 500 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 6 వేల కోట్లు చెల్లించామని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కారణంగా పేదలకు మిగులుతున్న డబ్బులు జాగ్రత్తగా జమ చేసుకుంటే పేదరికం తగ్గిపోతుందని అన్నారు. పేదలు సొంత ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని గృహ ప్రవేశానికి పిలిస్తే తప్పనిసరిగా వస్తామని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను నాణ్యమైన సామాగ్రి వాడుతూ చేపట్టాలని, 10 కాలాల పాటు మనం నిర్మించిన ఇండ్లు మనకు ఉపయోగపడాలని, ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, స్టీల్, ఇటుకలు వంటి సామాగ్రి ధరలు పెరుగకుండా మండల స్థాయిలో అధికారులు నియంత్రించాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబు, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



